హైదరాబాదు ఎడిషన్ HYDERABAD EDITION

304744

ఆంధ్రపత్రిక దినపత్రిక
చందా రేట్లు
దినపత్రిక — 0—25 పైసలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరానికి — రు.	88—00	95—20
అరమాసానికి — రు.	44—00	47—60
3 మాసాలకు — రు.	22—50	24—30
1 మాసానికి — రు.	7—50	—

ఉదయం
హైదరాబాదు
శనివారం
27 9 1975
THE ANDHRAPATRIKA
Regd, H/HD. 231

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం: 62
సంచిక: 175
పుటలు: 6
వెల: 25 పైసలు

1898 నుండి ప్రసిద్ధి గాంచినది.
పండితశ్రీ డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యమునకు - బలమునకు
ఆయుర్వేదాశ్రమం (ప్రై) లిమిటెడ్ 100 జి.ఎన్.రోడ్ మదరాసు,17



ఇంజనీర్ల సంస్థలో 24 వ తేదీన ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పారిశ్రామిక మండలుల సమాఖ్య వాణిజ్య పన్నులను గురించి నిర్వహించిన సదస్సులో ప్రసంగిస్తున్న రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ పీడతల రంగారెడ్డి. కుడినుంచి ఎడమకు రెవిన్యూ బోర్డు సహకార్యదర్శి శ్రీ ఆర్ వి వైద్యనాథ అయ్యరు, శ్రీ మద్దిరంగనాథశాయి, శ్రీ బన్సీలాల్ గుప్త, శ్రీ జి. మంగేలాల్ సరానాలను కూడా చిత్రంలో చూడవచ్చు.

పంపిణీ వ్యవస్థ సంస్కరణకు శాసన చర్యలు - పయ్ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26: పంపిణీ వ్యవస్థను క్రమబద్ధం చేయడానికిగాను కేంద్రప్రభుత్వం ఒక వ్యూహాన్ని తయారు చేసింది వినియోగదారుల ఆసక్తిని పరిరక్షించడానికి, పజాపంపిన వ్యాపార విధానాలను ఆచరణలో పెట్టించడానికి శాసన పూర్వకమైన చర్యలు తీసుకోవడం, ఈ సందర్భంగా ప్రభుత్వం తీసుకోనున్న చర్యలలో ఒకటి.

రాష్ట్రాల సహకారశాఖామంత్రుల సమావేశానికి నేడిక్కడ కేంద్రపరిశ్రమలు, పౌరసరఫరాలమంత్రి శ్రీ టి. ఏ. పయ్ ప్రారంభోత్సవం చేస్తూ ఈ విషయాన్ని వెల్లడించారు.

రాష్ట్ర ప్రభుత్వాలను సంప్రదించి మొదట ఇట్టి వ్యూహాన్ని సిద్ధం చేయడం జరిగిందని, ఈ పథకం ప్రకారం పంపిణీ వ్యవస్థను క్రమంగా సహకార సంస్థల క్రిందికి తీసుకురావడం సంస్థలు ఉత్పత్తి వస్తువులను సహకార సంఘాలకు కేటాయించడం మొదలైనవి జరుగుతాయని ఆయన తెలిపారు.

కంట్రోలు వస్త్రాలను నిత్యావసరవస్తువులను సహకార సంఘాలద్వారా పంపిణీ చేసేందుకు సంబంధించిన పథకం ప్రాథమ్యాన్ని వివరించారు.

రు. 455 కోట్ల మేరకు ఆర్థిక సహాయాన్ని కల్పించేందుకుగాను కేంద్రం ఒక ప్రత్యేక పథకాన్ని రూపొందించినదని శ్రీ పయ్ చెప్పారు. ఈ వెంటనే సహకార సంఘాలకు వాటాధనం సమకూర్చడానికి వినియోగించవచ్చునన్నారు. సహకార బాంకులతోపాటు వాణిజ్య బాంకులనించికూడా సహకార సంఘాలకు సహాయం సమకూర్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన వెల్లడించారు.

కేంద్ర పౌర సరఫరాలశాఖ సహాయ మంత్రి శ్రీ ఏ. సి. జార్జి మాట్లాడుతూ, పరిశ్రమలలో ఉత్పత్తి స్థోమతను పూర్తిగా వినియోగించక పోవడం తప్పన్నారు. ప్రభుత్వ రంగం పరిశ్రమలు గడచిన కొన్ని నెలలలో చెప్పుకోదగ్గ పురోగతి సాధించాయని, ప్రైవేటు రంగంలో కూడా ఉత్పత్తి స్థోమతను సంతృప్తికరమైన మేరకు వినియోగించని పరిశ్రమలపై తగు చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించడం జరిగిందని ఆయన తెలిపారు. సహకార రంగంలోని పరిశ్రమలు ముఖ్యంగా సందర్భ, నూలు మిల్లులకు కూడా ఈ చర్యలనుండి మినహాయింపు వుండదని ఆయన హెచ్చరించారు.



"అబ్బే! ఆఫీస్‌ఫైల్స్‌కావోయ్! మా ఆవిడ దీపావళి నవలల పోటీకి రాసిన నవల. పార్సిలు చేయించి పోస్టు చేయడానికి వెళ్తున్నా!"

గ్రామీణ బాంకుల వ్యవస్థాపనకు ఆర్డినెన్స్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26: దేశంలో గ్రామీణ బాంకుల ఏర్పాటుకు అవకాశం కల్పిస్తూ రాష్ట్రపతి నేడు ఒక ఆర్డినెన్సు జారీ చేశారు.

మొదట, అక్టోబర్ 2 న అలాంటిబాంకులు అయిదు నెలకొల్పబడతాయి. అవి ఉత్తర ప్రదేశ్‌లో మొరాదాబాద్, గోరక్‌పూర్‌లోను, హర్యానాలో భివానీలోను, రాజస్థాన్‌లో జైపూర్‌లోను, పశ్చిమ బెంగాల్‌లో మాల్దాలోను ఏర్పాటవుతాయి.

ఈ అయిదింటిని వరుసగా సిండికేట్ బాంక్, స్టేట్‌బాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్‌బాంక్, యునైటెడ్ కమర్షియల్ బాంక్, యునైటెడ్ బాంక్ ఆఫ్ ఇండియా ప్రారంభిస్తున్నాయి.

ఆర్డినెన్సు ప్రకారం, ఈ కొత్తబాంకుల వాటాధనంలో 50 శాతం కేంద్రప్రభుత్వము, 15 శాతం ఆయా ప్రాంతాలకు సంబంధించిన రాష్ట్ర ప్రభుత్వాలు, 35 శాతం కొత్తబాంకును ప్రారంభిస్తున్న వాణిజ్య బాంకు సమకూరుస్తాయి.

ప్రధానంగా షెడ్యూల్డ్ కమర్షియల్ బాంకులుగా వుండే ఈ కొత్త బాంకులకు, ఈ క్రింది విషయాల్లో తేడా వుంటుంది:

1. అవి పనిచేసే ప్రాంతం, ఏ రాష్ట్రంలోనైనా ఒకటి లేక ఎక్కువ జిల్లాలకు పరిమితమై వుంటుంది.

2. అవి ముఖ్యంగా చిన్న ఒక మాదిరి రైతులకు, వ్యవసాయ కూలీలకు, గ్రామీణ వృత్తి పనివారికి, అవుత్సాహితులై చిన్న పారిశ్రామిక వేత్తలకు, కొద్దిపాటి స్థితిగల వారికి అప్పులు, అడ్వాన్సులు మంజూరు చేస్తాయి.

3. ఏ రాష్ట్రంలోగాని సహకారసంఘాలు అప్పు లిచ్చే రేట్లకంటె, ఈ బాంకులు అప్పు లిచ్చే రేట్లు అధికంగా వుండవు.

4. ప్రాంతీయ గ్రామీణ బాంకుల ఉద్యోగుల జీతాల స్వరూపాన్ని కేంద్రప్రభుత్వం నిర్ణయిస్తుంది. ఆయా రాష్ట్రప్రభుత్వాల, స్థానిక సంస్థల ఉద్యోగుల వేతన స్వరూపాన్ని, ఆ బాంకు పనిచేసే ప్రాంతంలో హోదాను దృష్టిలోపెట్టుకుని ఈ నిర్ణయం చేయబడుతుంది.

ఆంధ్రప్రదేశ్ వస్త్రాలపట్ల విదేశీయుల మోజు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26: ఇక్కడ అశోకా హోటలు ఆవరణలో నేడు ప్రారంభమయిన భారతీయ దుస్తుల ప్రదర్శనలో ఆంధ్ర ప్రదేశ్ స్టాల్ విదేశీ కొనుగోలుదారులను ఎక్కువగా ఆకర్షిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వ జవుళి అభివృద్ధి సంస్థ అనేక రకాల అందమయిన రెడీమేడ్ దుస్తులను ఇందులో వుంచింది. వాటిలో కలంకరీ ప్రింట్లు, పోచంపల్లి సిల్కు, నెల్లూరు చెక్స్, ఎమ్మిగనూరు నూలు వస్త్రాలు మొదలయినవి వున్నాయి.

రాష్ట్ర జవుళి పరిశ్రమ మంత్రి శ్రీ కేశవులు స్వయంగా ఈ ప్రదర్శనను పర్యవేక్షిస్తున్నారు. కేంద్ర పరిశ్రమలు—పౌర సరఫరాల శాఖ సహాయ మంత్రి శ్రీ ఏ. పి. శర్మ ఈ విభాగాన్ని చూడవచ్చినపుడు స్వయంగా స్వాగత మిచ్చి స్టాల్ అంతా చూపించారు.

శ్రీ శర్మ ఈ ప్రదర్శనకు ప్రారంభం చేశారు. శ్రీ కేశవులు మాట్లాడుతూ, భారతీయ మిల్లు వస్త్రాలకు, చేనేత వస్త్రాలకు ఎగుమతి అవకాశాలు ఎక్కువగావున్నవని చెప్పారు. జవుళి పరిశ్రమ ముడిసరుకులు ఎగుమతి నుంచి ఇప్పుడు రెడీమేడ్ దుస్తుల ఎగుమతి వరకు గొప్ప అభివృద్ధిని సాధించింది. త్వరలోనే రు. 1000 కోట్ల విలువ మేరకు ఎగుమతులు జరుపగలమని ఆశిస్తారు. దేశంలో చేనేత పరిశ్రమ ఉత్పత్తి కేంద్రాలు తెరవడాన్ని హర్షిస్తూ, ఎక్కువగా దుస్తులకేంద్రాలను తెరవాలని, అవిభాగం చేతి వృత్తుల వారికి, దర్జీపనివారికి ప్రోత్సాహం కల్పించబడాలని సూచించారు. ఉత్పత్తిదారుల, పనివారల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలని కోరారు. రాష్ట్ర జవుళి పరిశ్రమాభివృద్ధి సంస్థ రు. 125 లక్షల మూల ధనంతో ప్రారంభించబడిందని, ఎగుమతులకు దోహదం చేసే దుస్తుల తయారీని ప్రోత్సహించడం దీని లక్ష్యమని వివరించారు. రాష్ట్రంలో దాదాపు 6 లక్షల చేనుగ్గాలు కలవని, వాటికి రు. 100 కోట్ల విలువకు ఎగుమతులు జరిపే శక్తి కలదని తెలిపారు.

అధికార భాషా సంఘం అధ్యక్షుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, తమ సంఘం తయారు చేసిన తాత్కాలిక నివేదికను ఈ 25 న ముఖ్యమంత్రి శ్రీ జంగం వెంగళరావుకు సమర్పించినప్పటి చిత్రం. విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావును, సంఘం సభ్యుడు శ్రీ టి. నాగేశ్వరరావుసుగూడా చిత్రంలో చూడవచ్చు.

కాజీపేటదగ్గరబుగ్గతో భూగర్భగుహా!

కడపు, సెప్టెంబర్ 26: కన్నెలవాగువెరుపు సమీపంలో బుగ్గతో సహా ఒక భూగర్భ గుహ ఏర్పడింది. అక్కడ భూగర్భం నుండి నీళ్లు పైకి వస్తున్నాయి.

జిల్లాకలెక్టరు శ్రీ పి. ఎల్. సంజీవరెడ్డి నిన్న ఆ చోటును సందర్శించి వచ్చారు. చెరువుకు రెండు ఫర్లాంగుల దూరంలో యీ భూగర్భ గుహా ఏర్పడిందని దీనివలన చెరువుకు ఎలాంటి ప్రమాదం లేదని, అయినా చెరువుకు ఎలాంటి ప్రమాదం సంభవించకుండా చూచేందుకు, భూగర్భశాస్త్ర నిపుణులు పరిశీలించేందుకు ఆ భూగర్భగుహను పరిరక్షించేందుకు చర్యలు తీసుకోవడమైనదని ఆయన చెప్పారు.

ఆస్థలాన్ని పరిశీలించేందుకు కర్నూలులోని భూగర్భ శాస్త్ర నిపుణులను పిలువడం జరిగింది.

కన్నెలవాగు చెరువు కాజీపేటదగ్గరవుంది.

బాడుగ లారీలకు జాతీయ పర్మిట్లు: ఆర్డినెన్సు జారీ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26: రవాణాకు వాడకం చేసే లారీలకు జాతీయ పర్మిట్లు మంజూరు చేయడం ద్వారా అవి ఆటంకాలు లేకుండా శీఘ్రంగా సరుకు రవాణా చేయడానికి వీలు కలిగించే నిమిత్తం 1939 మోటారు వాహనాల చట్టానికి సవరణలు ఆమోదిస్తూ ఒక ఆర్డినెన్సును రాష్ట్రపతి నేడు జారీ చేశారు.

ప్రధాని మంత్రి ప్రకటించిన 20 సూత్రాల కార్యక్రమంలో ఇది కూడా ఒక భాగం. ప్రతి రాష్ట్రమూ లేదా కేంద్ర పాలిత ప్రాంతము ఎన్ని జాతీయ పర్మిట్లు జారీ చేయవచ్చో కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేస్తుంది. మొదట్లో ఇలా 5300 పర్మిట్లు జారీ చేస్తారు. ఈ పర్మిట్ కోరుకునే ప్రతి బ్యాంకూ స్వరాష్ట్రంతో పాటు మరోనాలుగు పొరుగు రాష్ట్రాలను తన వ్యాపార కార్యకలాపాలకు ఎంపిక చేయాలి.

మామూలుగా స్వరాష్ట్రానికి వెళ్లించవలసిన అన్ని సమస్యలు పర్మిట్‌దారు చెల్లించాలి. వాటితో పాటు ఎంపిక చేసుకున్న ప్రతి ఒక్క రాష్ట్రానికి ఏటా రు. 700 చొప్పున కాంపౌజిట్ రుసుం రెఫ్రిగరేటెడ్ స్వరాష్ట్రంలోనే చెల్లింపు చేయాలి. ఇది గాక మరో రు. 500 అథరైజేషన్ రుసుం, ప్రతి పర్మిట్‌కు సాలీనా చెల్లించాలి. ఇది కూడా స్వరాష్ట్రంలోనే వసూలు చేస్తారు. కాంపౌజిట్ రుసుం ఆయా రాష్ట్రాలకు చెందజేసి, అథరైజేషన్ రుసుం స్వరాష్ట్రమే వుంచుకుంటుంది. ఏడాది గడిచాక ఈ పథకం ఎలా పనిచేస్తున్నదీ సమీక్షించబడుతుంది.

జాతీయ పర్మిట్లు మంజూరు చేసేటపుడు అవి కొద్దిమంది చేతులలో కేంద్రీకృతం గాకుండా జాగ్రత్త తీసుకుంటారు. ఈ పర్మిట్లలో సగ భాగం ప్రస్తుతం అంతర్—రాష్ట్ర జోనల్ పర్మిట్లున్నవారికి, 25శాతం అంతర్—రాష్ట్ర పర్మిట్లున్నవారికి ఇస్తారు. మిగిలిన 25 శాతం క్రొత్తవారికిచ్చి ప్రోత్సహిస్తారు. ముఖ్యంగా నిరుద్యోగ యువకులకు, మాజీ సైనిక సిబ్బందికి ప్రాధాన్యం చూపుతారు. వారికి ఋణ సహాయం అభ్యమవుతుంది.

ఏ వ్యక్తి అయినా మూడు జోనల్ లేదా జాతీయ పర్మిట్లు కలిగివున్నా, లేక ఏ కంపెనీకి అయినా ఏడు ఇటువంటి పర్మిట్లు వున్నా, ఇక ఆ సంఖ్య మించి జాతీయ పర్మిట్ ఇవ్వరు.

ప్రారంభ పర్మిట్ ఇచ్చేటపుడు ఏ శకటమూ కూడా నాలుగేండ్లు మించి తిరిగి వుండ కూడదు. అదేవిధంగా అథరైజేషన్ సమయానికి 9 ఏండ్లు మించి తిరిగి వుండకూడదు.

రష్యా-భారత్‌ల మధ్య ఉపగ్రహ టెలిఫోన్ సంబంధం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26 భారత్—సోవియట్ యూనియన్‌ల మధ్య సరాసరి ఉపగ్రహ టెలిఫోన్ సంబంధం ఏర్పాటయింది. పూనే సమీపాన అర్వేలోని కేంద్రాన్ని బొంబాయికి మైక్రోవేవ్‌ద్వారా కలిపారు.

రు. 5 లక్షలు కాజేసిన

నగర చిట్‌ఫండ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టరు అరెస్టు

(ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 26: నగరంలో పెక్కు మందిని మోసగించి రు. 5 లక్షలు కాజేసిన ఒక చిట్‌ఫండ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టరును పోలీసులు అరెస్టు చేసి, జ్యూడిషియల్ కస్టడీలో వుంచారు.

ఇతని పేరు ఎ. వి. మోహన్, కేరళీయుడు. కాచిగూడాలోని ఆర్. వి. కమర్షియల్ కంపెనీ మేనేజింగు డైరెక్టరు. గత జూన్‌లో మోహన్ పరారైపోయాడు. ఢిల్లీలో ప్రత్యేక పోలీసులు పట్టుకుని ఇక్కడకు నిజాంపోలీసులకు అప్పగించారు.

1967లో ఇతడు ఈ కంపెనీ ప్రారంభించాడు. కొందరు డిపాజిటర్లు తమ చిట్ గడువు తీరగానే నెల్లాడబ్బు అడిగగా ఏదో ఒక సాకులో నెపక్కి పంపివేస్తూ వచ్చాడు. పైగా వాళ్లు బారినుంచి తప్పించుకునేందుకు ఒక ప్రయివేటు ఆస్పత్రిలో చేరాడు. అక్కడ నుంచి ఒక రోజు వత్తా లేకుండా పారిపోయాడు. కంపెనీ కార్యాలయానికి రాతం వేశాడు.

నలుగురూ ఫిర్యాదు చేయడంతో పోలీసులు దర్యాప్తు చేశారు.

ప్రధాని నిధికి బొంబాయి సినీ పరిశ్రమ వసూళ్లు

బొంబాయి, సెప్టెంబరు 26: ప్రధాన మంత్రి సహాయ నిధికి సినిమా నటీనటులు, దర్శకులు, నిర్మాతలు, తదితరులు నడిక్కడ శివాజీ పార్కు స్టేడియంలో జరిగిన సభలో రు. 32 లక్షల సైనికులకు నిధులు ప్రకటించారు.

నిధులు ఇచ్చిన వారు రాజకపూర్ రు.2 లక్షలు, రాజేష్‌ఖన్నా రు. 201 వేలు, ధర్మేంద్ర రు. 1 లక్ష, మనోజ్ కుమార్ తన్పిబ్సిన్నా, దేవ్ ఆనంద్, ప్రేంనాథ్, తలా రు. 1 లక్ష నిర్మాత సిప్పీ రు. 1లక్ష, ఇంకా చాలా మంది రు. 50 వేలు అంతకు లోపు ఇచ్చారు.

ఆశాపరేఖ్‌పై పరువు నష్టం దావా: హైకోర్టు కొట్టివేత

పాట్నా, సెప్టెంబరు 26: నందన్ సినిమాలో నటించిన ఆశాపరేఖ్‌పైన, ఆ చిత్ర నిర్మాణంతో సంబంధంగల ఇతరులపైన పాట్నా హైకోర్టు న్యాయవాదులు వేసిన పరువునష్టం దావాలో పాట్నా సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు ఇచ్చిన తీర్పును హైకోర్టు తోసివుచ్చింది. సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు కుమారి ఆశాపరేఖ్ భారత శిక్షాస్మృతి 500 (పరువు నష్టం) 108 (నేరాన్ని ప్రోత్సహించడం) సెక్షన్ల క్రింది నేరం చేసినట్లు తీర్పు చెప్పి వున్నారు.

పాట్నా హైకోర్టు న్యాయవాదులు సర్వశ్రీ అరున్ కుమార్ సిన్హా, ఎస్. ఎస్. కైతాన్, హెచ్. ఎల్. సరఫ్, సి. కె. జోషి తమ పిర్యాదులో కుమారి ఆశాపరేఖ్ కథానాయికగా నటించిన ఆ చిత్రం న్యాయవాదుల ప్రతిష్ఠకు, తమ ప్రతిష్ఠకు భంగకరంగా వున్నదని పేర్కొని వున్నారు.

హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఉదయ్ సిన్హా ఈ వాదాన్ని తోసివుచ్చారు. ప్రత్యేకించి ఎవరైనా కొందరు వ్యక్తులగురించి ఏమయినా పేర్కొనడం జరిగితే తప్ప ప్రతిష్ఠకు భంగం కలిగినదనడానికి వీలులేదని, ఆ చిత్రంలో చూపించిన న్యాయవాది పాత్ర, న్యాయవాద వృత్తికి గల సదాచారులకు విరుద్ధంగా నడుచుకునే వారికి మాత్రమే వర్తిస్తుందని, న్యాయవాదులందరూ పరువు నష్టపోయినదనడానికి వీలులేదని ఆయన పేర్కొన్నారు.

మద్రాసు, సెప్టెంబరు 26: వచ్చేవారం న్యూజీలాండ్ వెడుతున్న భారత హాకీజట్టు 5 మ్యాచ్‌లతోసహా 16 మ్యాచిలు ఆడుతుంది వింగ్ కమాండర్ ఎల్. ఎస్. భోలా మేనేజరుగావున్న ఈ బట్టాలో 22 మంది వున్నారు.

16 వేలమంది షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు హాస్టళ్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 26: ప్రస్తుత విద్యాసంవత్సరంలో రాష్ట్రంలో అదనంగా సుమారు 16 వేల మంది షెడ్యూల్డు కులాల విద్యార్థులకైనా హాస్టలు సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర మంత్రివర్గ ఉపసంఘం మంత్రివర్గానికి సిఫార్సు చేసింది.

ప్రస్తుతం రాష్ట్రంలో 28 వేల మంది షెడ్యూల్డు కులాల విద్యార్థులు ఇటువంటి సౌకర్యం అనుభవిస్తున్నారు. ఈ ప్రయోజనం పొందకుండా వున్న మిగిలిన 163 వేల మందిలో క్రొత్తగా కనీసం పదిశాతానికయినా ఈ సదుపాయాలు జరపడానికి అవకాశమున్న నిధులు సాంఘిక సంక్షేమశాఖ బడ్జెటు నుంచి కేటాయించాలని ఈ ఉపసంఘం గట్టిగా అభిప్రాయ పడింది.

రాష్ట్రంలో విద్య, యువజన సంక్షేమ వ్యవహారాలను గూర్చి ఈ ఉపసంఘాన్ని సంప్రతివర్గం నియమించింది. ఈ ఉపసంఘం విద్యాశాఖామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు అధ్యక్షతన ఈనెల 12వ తేదీన, 25వ తేదీన సమావేశమై ఈ సిఫార్సులు చేసింది. సిఫార్సులను నేడు ప్రత్యేకాధికారుల సమావేశంలో విద్యామంత్రి సెల్లడిచేస్తూ, వచ్చే మంత్రివర్గ సమావేశం వీటిపై నిర్ణయం తీసుకుంటుందన్నారు.

అర్హులైన షెడ్యూల్డు కులాల విద్యార్థులకు అందరికీ ఉచితంగా పాఠ్యపుస్తకాలు సరఫరా చేయడానికి అదనంగా రు. 1861 వేలు, అరు నుంచి పదవ తరగతి వరకు చదివే విద్యార్థులలో అర్హులయిన వారందరికీ ఉపకార వేతనాలివ్వడానికి అదనంగా రు. 19 లక్షలు కావాలనీ సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టరు సూచించారు.

పన్నెండు సూత్రాల కార్యక్రమం

విద్యార్థుల సంక్షేమంకోసం ఒక పన్నెండు సూత్రాల కార్యక్రమాన్ని ఈ ఉపసంఘం రూపొందించింది. ఈ కార్యక్రమం అమలు జరిపే పద్ధతులు నిర్ణయించడానికి పాఠశాల విద్యాశాఖ, సాంఘిక సంక్షేమశాఖ, సాంకేతిక విద్యాశాఖ, ఉపాధి కల్పన, శక్తిశాఖ, సహకార సంక్షేమ శాఖల డైరెక్టర్లతో ఒక సంఘాన్ని నియమించాలని కూడా తీర్మానించారు. అదేవిధంగా యువకులను సాంఘిక సంక్షేమ కార్యకలాపాలలో బాగా నిమగ్నులను చేయడానికై మరికొందరధికారులతో ఇంకొక సంఘాన్ని నియమించారు.

పన్నెండు సూత్రాల కార్యక్రమంలో విద్యార్థుల ఆరోగ్యం, విద్యేతర కార్యక్రమాలు, ఉద్యోగ విషయమై సహాయం, గ్రంథాలయ సౌకర్యాలు, ఉపకార వేతనాలు, విద్యార్థులకు సహకార సంఘాల ఏర్పాటు, హాస్టళ్లు మొదలయిన వాటికి సంబంధించి నిర్దిష్టంగా తీసుకోవలసిన చర్యలు సూచించబడినవి.

సమయం 14 [illegible] కాగా, 19వ తేదీ సభ్యుల సంతోషమిచ్చేలా జరిపాలని కూడా ఉపసంఘం నిర్ణయించింది.

మాఖిన్నసవితికొడుకుపిచ్చిగోపికి
పెళ్లైందనితెలిసి ఆపిచ్చోడ్ని పెళ్లి చేసుకుందేవరా అనిచూట్టానికి వెళ్లాను.
వండ్రపుత్! ఆఅందాన్నిచూడగానే నాస్వంతం చేసుకోవాలని ఆశపుట్టింది. ఎత్తువేశాను
నానుభూతి చూపించాను "కన్నుమని
నామీద పడిపడింది. ఆడువారిమాటలు
అర్థాలే వేరులే అని చెయ్యేశాను. చీపురు
కట్టతిరగేసింది. డామిట్! కథ అడ్డం
తిరిగింది. అయినా పగబట్టినతాచు
పామునినేనుకాటేయ్యకుండా వదులుతానా!
మరినాకుజరిగిన అవ
మానానికి నేనేం చేశానో
తెలుసుకోవాలంటే
"పిచ్చోడిపెళ్లి చూడండి
అక్టోబర్ 2న విడుదల
మీ
హరి
[గిరిబాబు]



హంగరీలో రాష్ట్రపతికి ఘనస్వాగతం

బుడాపెస్ట్, సెప్టెంబరు 26: రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్, యూగోస్లావియా నుంచి ఇక్కడికి వచ్చినప్పుడు ఆయనకు ఘనమైన స్వాగతం లభించింది. శ్రీ అహ్మద్ యిక్కడ నాలుగురోజులుండబోతారు

శ్రీ అహ్మద్ విమానంనుంచి దిగటంతోనే హంగరీ అధ్యక్షమండలి అధ్యక్షుడు శ్రీ పాల్ లూసాన్‌సీ ఎదురేగి, ఆయనకు స్నేహపూర్వకంగా స్వాగతం చెప్పారు. భారత రాష్ట్రపతిని ఆహ్వానించటంకోసం హంగరీ ప్రముఖులందరూ విమానాశ్రయానికి వచ్చారు.

న్యూయార్కు కాటన్

న్యూయార్క్, సెప్టెంబరు 26 :—	
నోవెంబరు	57—40
క్లోజింగు	57—35

ఆహ్వానం

ఆంధ్రప్రదేశ్ కాటన్ అసోసియేషన్ జనరల్ బాడి మీటింగ్ ది 28-9-'75 ఆదివారం ఉదయం 10గం జయలక్ష్మి కాటన్ & జయిల్ ప్రొడక్ట్స్ (ప్ర) లిమిటెడ్ పేరేచర్ల (గుంటూరు) వారి ఆవరణలో జరుగును గాన సభ్యులందరు తప్పక విచ్చేయ ప్రార్థన.

ఎం. ఇన్నయ్య సెక్రటరీ.



ఆంధ్రప్రదేశ్ నందు పారిశ్రామిక అవకాశములు

ఆంధ్రప్రదేశ్‌నందు కొత్త పరిశ్రమలు స్థాపించవలసిందిగా ఆసక్తిగల ఉత్సాహవంతులైన పారిశ్రామికులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్, హైదరాబాద్‌వారు ఆహ్వానిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌నందు యీ క్రింది పరిశ్రమలందు ఉత్పత్తులు మధ్యతరగతి మరియు భారీ తరగతులలో పరిశ్రమలు స్థాపించుటకు సంబంధించి 1975—76 సంవత్సరమునకు భారతప్రభుత్వమువారు, పరిశ్రమలకు యివ్వబడిన మార్గదర్శక సూచనల ప్రకారము యిస్తూ అవకాశములు లభ్య. కాబట్టి ఆసక్తిగల ఉత్సాహవంతులైన, పారిశ్రామికులు తమకు లెటర్ ఆఫ్ ఇంటెంట్ జారీ చేయబడుటకుగాని లేక రిజిస్ట్రేషన్‌కొరకుగాని సెక్రటేరియట్ ఫర్ ఇండస్ట్రియల్ అప్రూవల్సు, డిపార్టుమెంటు ఆఫ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు, (మినిస్ట్రీ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ సివిల్ సప్లయిస్).వారికిగాని లేక డైరెక్టర్ జనరల్ ఆఫ్ టెక్నికల్ డెవలప్‌మెంటు, న్యూఢిల్లీవారికిగాని దరఖాస్తు చేయవలసినదిగా కోరబడుచున్నారు. అట్లు వారు పంపుబట్టి తమ దరఖాస్తును పంపునప్పుడు, తమ దరఖాస్తు కాపీలు (2) ని డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్‌కు కూడా తమరు పంపవలెను. అవసరమైన ఫస్ట్ ప్రా—స్క్రిప్టర్ వసతులన్నియు రాష్ట్ర ప్రభుత్వముద్వారా అభింపచేయబడును.

కావలసిన యితర వివరములకు ఆసక్తిగల ఉత్సాహవంతులైన పారిశ్రామికులు డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్, హైదరాబాద్ లేక రీజనల్ డెవలప్‌మెంటు ఆఫీసరు. ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు, హైదరాబాద్— వరంగల్లు— కడప— విజయవాడ— విశాఖపట్నం వారిలో యెవరి కైనా సిలుసుబట్టి వ్రాయగోరడమైనది.

ఇంజనీరింగు పరిశ్రమలు :

1 గ్రే ఆయిరన్ కాస్టింగులు, హెవీ డ్యూటీ కాస్టింగ్సులు, అలాయ్ ఆయిరన్ కాస్టింగులు మరియు మెషిన్‌టూల్ గ్రేడ్ కాస్టింగులు (ఆటోమోటివ్ మరియు అలాయ్ వెరస్ కాస్టింగుల పరిశ్రమలకు విదేశీ సహకారము అనుమతింపబడును.)
2 మాలియబుల్ కాస్టింగులు.
3 నోడ్ జి. వెరస్ కాస్టింగులు (విదేశీ సాంకేతిక సహకారము ఆలోచింపబడును.
4 హెవీ ఎర్త్ మూవింగ్ ఎక్విప్‌మెంటునకు (అనుభవజ్ఞులైన పారిశ్రామికులు) 100 నుండి 800 హా. వ. రేంజి డీసెల్ ఇంజనులు.
5 హైడ్రాలిక్ బ్రేక్ అసెంబ్లీ (విదేశీ సహకారము ఆలోచింపబడును).
6 క్లచ్ అసెంబ్లీ మరియు క్లచ్ ప్లేట్లు (విదేశీ సహకారము ఆలోచింపబడును).
7 షాక్ అబ్జార్బర్స్.
8 డ్రైయింగ్ సిలిండర్లు, ఎం. జి. సిలిండర్లు కేలండర్ రోల్సు,— పల్పు మరియు పేపర్ మేకింగ్ యంత్రమునకు.
9 రోలర్ ఫ్లోర్‌మిల్స్ మరియు.
10 హెవీ డ్యూటీ క్రేనులు (రేడల్ క్రేనులు, పాకింగ్ షీట్ క్రేనులు, కంటెయినర్ క్రేనులు, వాస్ క్రేనులు వగైరా).
11 బాల్ మరియు రోలర్ బేరింగులు (స్పెషల్ టైపులు).
12 గ్రైండింగ్ వీల్సునందు ప్రత్యేక టైపులు (రబ్బర్ మరియు బేక్ లైట్ బాండెడ్ వీల్సు).
13 ఎగుమతికై కోటెడ్ ఆర్టిసిలు.
14 ఇంజనీరింగ్ స్టీల్ ఫైల్సు, మరియు రాస్పుస్ ఎగుమతికి—
15 కటింగ్ నిమిట్సు.
16 టంగ్‌స్టన్ కార్బయిడ్ మరియు టిప్డ్ టూల్సు.
17 రాక్ రోలర్ బిట్సు— మూడు పదార్థముల స్టాయిసుండి.
18 ఇండస్ట్రియల్ వెయిన్స్.

II ఎలెక్ట్రానిక్స్ :

1 రికార్డ్ ప్లేయర్సు మరియు రికార్డు చేంజర్సు (తక్కువ ఖరీదైనవి).
2 టెలిమెట్రీ, టెలికంట్రోల్ మరియు డేటా లాగింగ్ విధానములు.
3 ఎలెక్ట్రానిక్ ప్రాసెస్ కంట్రోల్ ఇన్‌స్ట్రుమెంటేషన్.
4 టాన్సు డ్యూసర్లు, సర్వోమోటార్లు, టెకో జనరేటర్లు వంటి కంట్రోల్ కాంపొనెంట్లు.
5 ఎలెక్ట్రో మెడికల్ ఇన్‌స్ట్రుమెంట్లు (ఎక్స్—రే మెషినులు, ఇంటర్నల్ పేస్ మేకర్లు, మల్టీ ఛానెల్, పాలిగ్రాఫ్స్).
6 ఎ హెచ్ ఎస్ / యు హెచ్ ఎస్ మైక్రోవేవ్ ఎలిటికల్ మరియు జియో— సైంటిఫిక్ ఇన్‌స్ట్రుమెంట్లు.
7 ఎలెక్ట్రానిక్ ట్యూబులు (మైక్రోవేవ్ ట్యూబులు, ఫోటోఇమేజ్ ట్యూబులు, మరియు గాస్ నింపబడిన ట్యూబులు.
8 కార్బన్ ఫిలిం రెసిస్టర్లు (విదేశీ సహకారము మరియు ఎగుమతులు విషయమ్ము ఆలోచింపబడును.)
9 మెటల్ ఫిలిం, మెటల్ ఆక్సైడ్ ఫిలిం రెసిస్టర్లు.
10 కార్బన్ ట్రాక్ / పొటెన్షియా — మీటర్లు.
11 వైర్ వౌండ్ సిరమిక్ పొటెన్షియా—మీటర్లు.
12 థర్మిస్టర్స్ మరియు వారిస్టర్లు.
13 సిరమిక్ కెపాసిటర్సు.
14 మేగ్నటిక్ హెడ్స్.
15 రిలేస్.
16 ప్రొఫెషనల్ గ్రేడ్ స్పీకర్లు.
17 ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డులు.
18 టేప్‌డెక్స్.
19 పెరిఫెర్స్.
20 టాంటలం కపాసిటర్లు.

ఎలెక్ట్రికల్సు :

21 ఎలెక్ట్రిక్ మోటార్లు.
22 హెచ్ టి. అండ్ ఎల్. టి. సర్క్యూట్ బ్రేకర్లు.
23 మోటారు స్టార్టర్లు.
24 ఎలెక్ట్రానిక్ పంకాలు మెరిట్స్‌మీద టైమ్‌స్విచ్‌లతో టేబుల్‌టైప్ వగైరా.
25 హాట్ ట్రీట్‌మెంటు ఫర్నేసులు.
26 వెల్డింగ్ ఎలెక్ట్రోడ్స్.

III కెమికల్ :

1 పెంటాట.
2 పెర్రిలైజర్లు: (ఎ) నైట్రోజనస్.
(బి) పొటాషిక్.
3 టెక్నికల్ గ్రేడ్ నెట్టిసైడ్స్.
4 డ్రగ్స్ అండ్ ఫార్మస్యూటికల్స్.
5 డై— స్టఫ్స్.
6 రి పెక్టరీస్.
7 వాటర్ వేర్.
8 రాటన్ టీడ్‌నూనె.
9 ఆర్టెట్ ఎక్స్‌ట్రాక్ట్స్.
10 పేటెంట్ మెడిసిన్ అండ్ టైనరీస్.
11 లర్క్‌పిడర్.
12 అస్బెస్టాస్ మిల్స్‌బోర్డ్ (కొవ్వింటికి మాత్రమే అగ్ని పద్దతిపైన).
13. బ్యాటరీలు సెల్సు, కాయగూరలు, మరియు పండ్ల ఉత్పత్తులు.
14. ఇండస్ట్రియల్ ఎక్సప్లోజివ్స్.
15. కాస్టిక్ సోడా.
16. సోడా ఆష్.
17. పేపర్ మరియు పేపర్ బోర్డు (కొవ్వింటికి మాత్రమే పద్దతిపైన).
18. సల్ఫ్యూరిక్ ఆసిడ్ 33000 టి. పి. ఏ. సామర్థ్యం కపాసిటీ కాపిటల్ ఇంపంప్డ్ యూనిట్లకు అవకాశము గలదు.
19. కోటెడ్ అబ్రేసివ్స్ మరియు బాండెడ్ అబ్రేసివ్స్.
20. అల్యూమినా.

DIPR No. 1158/Advt/75

పాండురంగా బెనిఫిట్ స్కీము
1 వ డ్రా ఫలితములు.
నం. 208. గంతోడి కుళాయప్ప,
ధర్మవరము.
బహుమతి మొత్తము: రూ. 4000
పాండురంగ ఫైనాన్సు,
ధర్మవరము, అనంతపురం జిల్లా.

అమ్మకము

1960 లో స్థాపితమై స్టెయిన్‌లెస్ స్టీల్‌తో హస్పిటల్, డైరీ, ఆటో మొబైల్ బటనులు తయారుచేయు స్టెయిన్‌లెస్ స్టీల్ ఇండస్ట్రియల్ యూనిట్, ఖాళీ స్థలము, భవనము, యంత్రములతో సహా అమ్మబడును. మద్రాసుకు 100 కి. మీ. దూరములో ప్రత్యేకంగా నెలకొనియున్నది. జవాబులకు బాక్సు నెం. 4789C/o.ఆంధ్రపత్రిక, విజయవాడ—3 కు వ్రాయవలెను.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నోటిఫికేషన్

ప్రభుత్వ డిగ్రీ / జూనియర్ కళాశాలలలో కెమిస్ట్రీ (ఉర్దూ మీడియం మాత్రం), ఇంగ్లీషు మరియు ఫిజిక్స్(తెలంగాణా ప్రాంతం) లలో జూనియర్ లెక్చరర్ తాత్కాలిక నియామకానికై, ఎవరైతే ఆయా సబ్జెక్టులలో 50% తక్కువకాకుండా మార్కులుపొంది, ప్రథమ లేక ద్వితీయశ్రేణి పోస్టుగ్రాడ్యుయేటు డిగ్రీ పొంది, 1—7—1975 వ తేదీ నాటికి 40 సంవత్సరముల వయస్సు పూర్తి కాకుండా ప్రభుత్వ, స్థానిక సంస్థలు మరియు గుర్తింపబడిన ప్రైవేటు సంస్థలలో పని చేస్తున్న ఉపాధ్యాయుల నుండి 15.10.75వ తేదీవరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తుదారులు ఈ క్రింది వివరములను దాఖలుపరుస్తూ, తమ దరఖాస్తులను తమ అధికారులద్వారా పంపవలెను. దరఖాస్తు నకలును డైరెక్టర్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు— 500004 వారికి సరాసరి పంపవలెను.

1. దరఖాస్తుదారుని పేరు మరియు చిరునామా :
2. పుట్టిన తేదీ :
3. ప్రథమ నియామక తేదీ మరియు మొత్తం సర్వీసు :
4. ప్రస్తుత హోదా మరియు జీతపు స్కేలు :
5. ప్రస్తుత సర్వీసు స్వభావం : (పెర్మనెంటు / అప్రూవ్డ్ ప్రొబేషనర్/ ప్రొబేషనర్ / టెంపరరీ)
6. ఆయా సబ్జెక్టులలో పోస్టు గ్రాడ్యుయేటునందు క్లాసు / డివిజను మరియు మార్కుల శాతము :
7. క్లాసులను తీసుకొనుటకు అర్హత పొందిన బోధనా భాష :

దరఖాస్తులను పంపునప్పుడు యాజమాన్యంవారు మరియు పాఠశాలల అధికారులు పుట్టిన తేదీ మరియు సర్వీసు వివరములు పరీక్షించి, వాటిని ధృవీకరిస్తూ అభ్యర్థుల పని మరియు నడవడి సంతృప్తికరముగా ఉన్నట్లు తెలుపవలెను.

జాయింటు డైరక్టర్ ఆఫ్
హయర్ ఎడ్యుకేషన్

DIPR No. 1153/Advt/75

మహిళా వత్సరం చేసిన మేలు

బొంబాయి, సెప్టెంబరు 26: కట్టుబట్టల్నిట్టి ఉల్లంఘించిన ఒక యువతి ఇది అంతర్జాతీయ మహిళా సంవత్సరం కావడం వల్ల గట్టి శిక్ష పడకుండా తప్పించుకోగలిగింది ఈ అంతర్జాతీయ మహిళా సంవత్సరంలో స్త్రీల పట్ల సార్వత్రికంగా సంతోషకరమైన అవధార్యాన్ని చూపాలని ఆమె నేడుకోగా కోర్టు ఆమె నేడుకోలును మన్నించి ఆమెను జరిమానాతో వదలి పెట్టింది.

ఈ యువతి ఒక గల్ఫ్ రాజ్యం నుండి వచ్చిందని, ఆమె తన వెంట టి. వి. సెట్టు, కుక్కింగ్ రేంజి, స్టీరియో, టేపు రికార్డరు, పాంచర్య సాధనాలు ముప్పుగు సుంకం విధించవలసి వస్తువులను తీసుకు వచ్చిందని, వీటన్నిటి విలువ మొత్తం రు. 40,000 లని నిమ్నాన్నాశయంలోని కస్టమ్స్ అధికారి చీఫ్ మెట్రో పాలిటన్ మేజిస్ట్రేటు శ్రీ ఎం. ఎం. భగ్నకు తెలియ జేశారు. ఈ సామగ్రి ప్రయాణికులు తమవెంట ఎంత సామాను తీసుకు రావచ్చునో అంతకన్నా బాగా ఎక్కువగా వున్నదని ఆయన చెప్పారు.

అన్ని విషయాలను ఆలోచించిన మీదట, ఇది అంతర్జాతీయ మహిళాసంవత్సరం కాబట్టి, ఈ యువతికి గట్టి శిక్ష విధించాలన్న ప్రాసిక్యూషన్ కోర్కెను తాను త్రోసి పుచ్చి జరిమానాతో ఆమెను వదలి పెడుతున్నట్లు శ్రీ భగ్న తెల్పారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పజా పనులశాఖ, ప్రాజెక్టు విభాగము
నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడికాలువ

టెండరు వాయిదా ప్రకటన

సూపరింటెండింగు ఇంజనీరు, నాగార్జునసాగర్ కెనాల్సు, ఒంగోలు సర్కిలు వారిచే టెండరు నోటీసు నెం. 1/75—76 ప్రకారము పిలువబడిన పని:—చీకటిగలపాలెం మేజరు మీద నాగార్జున సాగరు కుడికాలువ 14వ బ్రాంచులో కి.మీ.5.13 (మై.3.1.326) వద్ద అక్విడక్టు కట్టుట మరియు యిరుగైపుల కట్టలు పోయుటకుగాను టెండర్లు యీ దిగువ తెలియపరచిన విధముగా వాయిదా వేయబడినవి.

(1) టెండర్లు తీసుకొను ఆఖరు తేది: 31—10—75 సాయంత్రం 4 గంటలవరకు. టెండర్లు అదే రోజు సాయంత్రం 4—30 నిముషములకు తెరువబడును.
(2) టెండరు ఫారములకొరకు దరఖాస్తులు చేరవలసిన ఆఖరుతేది 17—10—75 సాయంత్రం 5 గంటల వరకు.
3) టెండరుఫారములు ది.24—10—75 నుండి 27—10—75 వరకు ఆఫీసు పనిచేయు కాలములో పొందవచ్చును. పైన తెలియ పరచిన టెండరు నోటీసులోని యితర నిబంధనలలో మార్పులేదు.

(సం) డి. శ్రీనివాసులు,
సూపరింటెండింగు ఇంజనీరు (యడిషనల్ చార్జి) నాగార్జునసాగర్ కెనాల్సు సర్కిలు, ఒంగోలు.

సెల్లార్లుక్యాంపుకాలనీ,
తేది: 22—9—75. | ఒంగోలు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పజా పనులశాఖ, ప్రాజెక్టు విభాగము, నాగార్జునసాగర్ ప్రాజెక్టు, కుడికాలువ డివిజను, హెడ్ క్వార్టర్స్ సర్కిల్, హైదరాబాద్. (ఆం. ప్ర.)

చిట్ టెండరు నోటీసు

No. 15 / 75—76 — Date: 18—9—1975

ఈ క్రింద పేర్కొన్న పనికి 3 వ తరగతి మరియు అంతకు పై తరగతికి చెందిన విశిష్టమైన కంట్రాక్టర్లు, ప్రఖ్యాత సంస్థలు మరియు సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆర్ అండ్ బి, హెడ్‌క్వార్టర్స్ సర్కిల్, హైదరాబాదువారిచే అధికారం పొందిన కంట్రాక్టర్లు నుండి ఎల్. ఎస్. కాంట్రాక్టు పద్దతిపై సీలువేసిన టెండర్లు, సూపరింటెండింగ్ ఇంజనీరు, ఆర్ & బి, హెడ్‌క్వార్టర్స్ సర్కిల్, హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్ వారిచే ఈ కార్యాలయములో 11—11—1975 తేదీ సాయంత్రం 3—30 గంటలవరకు అందుకొనబడి, సదరు టెండర్లు అదేరోజు సాయంత్రం 4 గంటలకు తెరువబడును.

పని నెం.	పని పేరు.	టెండరుతోబాటు 1% డిపాజిట్ రూపంలో	ఒప్పందమునందలి ధరలపట్టికలో 1% బ్యాంక్ గ్యారంటీ	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఆర్ అండ్ బి	టెండరు షెడ్యూళ్ళు ఖరీదు.	కాంట్రాక్టు కాలము.
1.	హైదరాబాదులోని హిమయత్ నగర్‌నందుగల తెలుగు అకాడమీ ప్రస్తుత భవనముయొక్క 2వ అదనపు స్ట్రక్చరుకు కలపెట్టి 3 వ అంతస్తు (2వ అంతస్తు) నిర్మాణం (4 వ సీలింగు)	రు. 1515—00	రు. 1010—00	సర్కిల్ విల్డింగ్స్ డివిజన్, హైదరాబాదు	రు. 29—12	9 నెలలు.

టెండరు షెడ్యూళ్ళు ఖరీదు "M. H. 882 Cash Remittance and adjustments between Offices sending accounts to the same A. G. I. Accounts Officer, P. W. Remittances III other remittance (b) or items adjustable by P. W. Offices adjustable towards the Cost of tender Schedules" అను హెడ్ ఆఫ్ అక్కౌంట్‌నకు అందుకు సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పేరున చెల్లించి, సదరు చలానాను, రిజిస్టరైనట్టి దాఖలాను టెండరు డాక్యుమెంట్సుకై వంపు దరఖాస్తునకు జతపరిచి, 30—10—1975 వ తేదీ సాయంత్రం 5 గంటలకు లేక అంతకు ముందుగా చేరునట్లు పంపవలెను. టెండరు షెడ్యూళ్ళు సూపరింటెండింగ్ ఇంజనీరు, ఆర్ అండ్ బి., హెడ్ క్వార్టర్స్ సర్కిల్, హైదరాబాదు వారి కార్యాలయంలో 4—11—75 నుండి 6—11—75 వ తేదీవరకు అన్ని పని దినములలో జారీ చేయబడును. ఎట్టి కారణములు తెలుపకుండా ఏదైనా లేక అన్ని టెండర్లును నిరాకరించు అధికారం సూపరింటెండింగ్ ఇంజనీరు రిజర్వు చేసుకొనియున్నారు. టెండరు షెడ్యూళ్ళు పోస్టుద్వారా పంపబడవు. ఎట్టి పరిస్థితులలోను టెండరు షెడ్యూళ్ళు ఖరీదు తిరిగి పొందు ఇవ్వబడదు.

(సం) యల్. జి. రెడ్డి,
సూపరింటెండింగ్ ఇంజనీరు, ఆర్ అండ్ బి,
హెడ్‌క్వార్టర్స్ సర్కిల్, హైదరాబాదు,
ఆంధ్రప్రదేశ్.

DIPR No. 1154/Advt/75

ఉపాధ్యాయుల కొత్త స్కేళ్లు

ప్రభుత్వ ఉత్తర్వులు

హైదరాబాదు, సెప్టెంబరు 26: రాష్ట్రములో ఉపాధ్యాయుల వేతనాల స్కేళ్ళ సవరణకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం విడుదల చేసింది.

ఈ కొత్త (1974) స్కేళ్ళు జూనియరు కళాశాలల ఎడ్హాకులకు రు. 700—1200 (గ్రేడులోను, జూనియరు లెక్చరర్లకు రు. 430— 800 (గ్రేడులోను, వ్యాయామ విద్య శిక్షకులకు రు. 320— 580 (గ్రేడులోను, గ్రాడ్యుయేటు లైబ్రరియన్లకు రు. 310— 560 (గ్రేడులోను నిర్ణయించబడుతున్నవి.

పోలీసుల తొలగింపు

(పొద్దుటూరు, సెప్టెంబరు26: పొద్దుటూరు డివిజనులో అవినీతి పద్ధతులు, అసమర్థత కారణంగా పనికొండు నుండి రాచిస్టేబుళ్ళను, ముగ్గురు హెడ్ కానిస్టేబుళ్ళను తొలగించినట్టు నెక్కడికి అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది. (స్వ.వి.)

అక్రమ రిటెంచిమెంట్లు లే ఆఫ్‌ల నిరోధానికి చట్టం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26: అక్రమంగా లే—ఆఫ్‌లు రిట్రెంచిమెంట్లు, సూచీపేతు కొవ్వుసంస్థలలో సాగించడాన్ని నిరోధించేందుకు శాసనాన్ని తీసుకురావాలని ప్రభుత్వం నిశ్చయించింది.

"పరిశ్రమల యజమానులు ఇటువంటి పద్ధతులు జరుగనివ్వరని మేమాశిస్తున్నప్పటికీ ఇంకా జరుగుతూనే వుండడం ప్రభుత్వానికి ఆందోళన కలిగించింది. అధికోత్పత్తి సాధనకు సర్వశక్తులను కూడదీసుకుంటున్న ఈ తరుణంలో ఇది జరగడం వాంఛనీయం కాదు. ముఖ్యంగా ప్రజల నిత్యవాడకపు వస్తువుల సప్లయి విషయం జరుగవలసివున్నది" అని అధికార ప్రకటనలో తెలుపబడింది.

లే—ఆఫ్, రిట్రెంచిమెంటు వంటి వాటికి నుండుగా ఒక అధికార వ్యవస్థ ఆంగీకారం పొందేటట్టు చూడాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలిసింది. అలాగే తమ సంస్థను మూసివేయదలిస్తే యజమానులు తగు కారణాలు చూపవలసి వుంటుంది. ప్రస్తుతం ఈ మూసివేతలకు 60 రోజుల నోటీసు చాలు. దానిని నిరోధించడానికి చట్టంలో అధికారం లేదు.

పొద్దుటూరు పట్టణంలో దురాక్రమణల తొలగింపు

(పొద్దుటూరు, సెప్టెంబరు25: పొద్దుటూరు మునిసిపల్ ప్రాంతంలో ఆక్రమణలను తొలగించే కార్యక్రమాన్ని పురపాలక సంఘం వారు చేపట్టారు. మైదుకూరు బస్సుకు బదులుదారే బస్సు స్టాండులో ఈ విధంగా ఆక్రమించిన స్థలాలలో కట్టిన పక్కా భవనాలు కూడా అధికారులు పడగొడుతుంటే అదివారంనుండి గుంపులు చేరి చూడటం కనిపించింది.

పట్టణాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దే, రాకపోకల ఇబ్బందులను తగ్గించేందుకు పురపాలక సంఘం ప్రత్యేకాధికారి శ్రీ ఆర్. జె. పీటర్స్ ధైర్యంగా ఈ పని చేపట్టడం, బహుశా కలక్టరు ఆదేశాలను అనుసరించేనని అందరూ అనుకుంటున్నారు.

ఈ పట్టణానికి కడపజిల్లా కలక్టరు శ్రీ పి. ఎల్. సంజీవరెడ్డి ఇటీవల మొదటిసారిగా వచ్చినప్పుడు, క్కడి ఆక్రమణలను, అనారోగ్య పరిస్థితులను చూచి, రెవిన్యూ, పోలీసు, పురపాలనాధికారులను గట్టిగా మందలించారని తెలిసింది దానితో పురపాలక సంఘంవారు ఈ పని ప్రారంభించారు. దురాక్రమణలు జరిపిన వారంతా ఇప్పుడు దిక్కుతోచక గడగడలాడి పోతున్నారు. అయితే ఇలా అధికారులు తమ పని కొనసాగిస్తారా, మధ్యలో ఆపేస్తారా అన్నది చూడాల్సి ఉంది.

రోడ్డు ప్రక్కలగల పెట్టె దుకాణాలను తొలగించడంతో, వాటితో బ్రతుకు వెళ్ళబోసుకునే ఒలిపిలవారు అవారు రుద్యోగులవుతున్నారు. ఇలాంటివారికి ఏదైనా కొట్లు నిర్మించి అద్దె కివ్వడమో, రాకపోకలకు ఇబ్బందిలేని చోట్ల దుకాణాలు పెట్టుకోడానికి అనుమతించడమో అవసర మనిపిస్తోంది.

మార్కెట్ ధరలు

హైదరాబాద్ బంగారం-వెండి ధరలు

హైదరాబాదు, సెప్టెంబరు	26:—
బంగారం తులం రూ.	616—00
వెండి 1 కిలోగ్రాం	1205—00
,, 10 గ్రాములు	12—75

బొంబాయి, కలకత్తాలలో

స్టాండర్డ్ బంగారం(రెడి)రూ.	526—00
వెండి (రెడి)రూ.	1234—00
కలకత్తా—వెండి (రెడి)రూ.	1210—00

బొంబాయి నూనెగింజల మార్కెట్

బొంబాయి, సెప్టెంబరు 26 :— బొంబాయిలో ఈ రోజు ఓపెనింగు ధరలు ఇట్లా వున్నాయి :

ఆముదం గింజలు(సెప్టెం)	—
1976(ఏప్రిల్)	152—50
వేరుశనగ గింజలు సెప్టెం	—
1976(ఏప్రిల్)	207—00

యూనిట్ ట్రస్ట్

బొంబాయి, సెప్టెంబరు 26: యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా, యూనిట్ ధరలు సెప్టెంబరు27న ఇట్లా వున్నట్టాయి: అమ్మకం రూ. 10—45 కొనుగోలు 10—15

"హత్య చేయబడిన వ్యక్తి" కోర్టులో ప్రత్యక్షం. ఢిల్లీ పోలీసులపై న్యాయమూర్తి విమర్శ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25: ఢిల్లీ అదనపు జిల్లా, సెషన్స్ న్యాయమూర్తి శ్రీ ఎస్. ఎల్. కక్కర్ నిన్న ఒక హత్య కేసులో తీర్పుయిస్తూ ఢిల్లీ పోలీసుల నేర పరిశోధనా విభాగంపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ కేసులో ఒక ప్లాస్టిక్ వస్తువుల విక్రేతచే హత్య చేయబడినట్టు పోలీసులచే పేర్కొనబడిన 16 సంవత్సరాల రాజేంద్ర అనే కుర్రవాడు అనుకోకుండా కోర్టులో ప్రత్యక్షం కావడం జరిగింది.

రాజేంద్రను 1974 ఆగస్టులో హత్య చేశాడన్న ఆరోపణ చేయబడిన ఉమర్ ఎలాహి అనే ఆ ప్లాస్టిక్ వర్తకుడు నిర్దోషి అని తీర్పు చెబుతూ, ఈ కేసులో అనుకోకుండా వచ్చిన ఆశ్చర్యకరమయిన నేర పరిశోధనా వ్యవస్థ విశ్వసనీయతకు, ప్రతిష్ఠకు పెద్ద దెబ్బ అని న్యాయమూర్తి శ్రీ కక్కర్ పేర్కొన్నారు.

హత్యా నేరాల కేసుల సర్వసాధారణాలు భయంకరంగా ఉండే నీలున్నదని అందువల్ల ఈ కేసుల విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండడం అవసరమని శ్రీ కక్కర్ చెప్పారు.

ప్రస్తుత కేసులో ఆఖరి క్షణాన ఆశ్చర్యకరమయిన మార్పు వచ్చి ఉండకపోతే న్యాయశాస్త్రం ప్రకారం నిందితునికి అత్యంత తీవ్రమయిన శిక్ష పడి ఉండేదని ఆయన అన్నారు. అందువల్ల ప్రత్యేకంగా శిక్షణ పొందిన దర్యాప్తు సిబ్బంది అవసరం ఏర్పడుతున్నదని ఆయన తెలిపారు.

కేసుకు సంబంధించిన యావత్ పరిస్థితులను, నమోదయిన సాక్ష్యాలను బట్టి చూస్తే నేరంతో సంబంధం లేని వ్యక్తిని ఇందులో ఇరికించినట్లు బుజువయిందని న్యాయమూర్తి తమ తీర్పులో తెలిపారు.

చక్రపాణికాలధర్మం

ఆంధ్ర ఫిలిం చాంబర్ సంతాపం

విజయవాడ, సెప్టెంబర్ 25:ఆంధ్ర చలనచిత్ర వాణిజ్యమండలి కార్యనిర్వాహకవర్గం నిన్న ఇక్కడ సమావేశమై శ్రీ ఎ. వి. సుబ్బారావు (చక్రపాణి) హఠాన్మరణానికి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుమారుడయిన శ్రీ ఎ. సుధాకరరావుకు యితర కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తంచేస్తూ తీర్మానించింది.

కాగా శ్రీ చక్రపాణిమృతిపట్ల గౌరవ సూచకంగా విజయవాడలోని విజయచిత్రపు, విజయా కంబైన్స్, నవయుగ ఫిలిమ్స్, అనిల్ ప్రభాస్ ఎంటర్‌ప్రైజెస్, శ్రీఫిలింస్, లక్ష్మీ ఫిలింస్, అన్నపూర్ణా పిలిమ్స్ సంస్థల కార్యాలయాలు మూసివేయబడ్డాయి.

అమర్‌కోస్
ఇచ్చే స్వచ్ఛమైన గ్లూకోజ్ పౌడర్
అమర్ ఫార్మ మద్రాసు-3

ప్రీమియర్-ఎల్లోరా
నాణ్యమైన కలకత్తా తయారీ బట్టలు
హోల్‌సేల్ వ్యాపారవర్గములకు
యునైటెడ్ ఎలక్ట్రికల్స్
తమ సంస్థకు ఇబ్బందులు వాటిని సంప్రదించండి

మనికలో ప్రజలకు ఇష్టమైన ఫ్రండ్స్, బియస్‌సి, సియస్‌సి టాట్ బ్రాండ్ చెప్పులకు
ఫ్రండ్స్ షూకంపెనీకి దయచేయండి.

అమ్మకము

కొబ్బరి మొక్కలు

3 సంవత్సరములలో కాయు పొట్టిజాతి కొబ్బరి మొక్కలు వున్నవి.
S.A.H. నర్సరీ, ప్రొ.డా. A.అన్న పూర్ణయ్య బాపట్లేపల్లి— 521120, దివితాలూకా

పుస్తకములు

గ్రామ కరణం, ముసుపటి పరీక్ష పుస్తకములను బాలేమర్రి నాగభూషణరావు, (S/o లక్ష్మీ నరసింహం) 6/1 అరండల్‌పేట, గుంటూరు—1, అని వ్రాయవలెను

కావలెను

బండ్లమూడి హనుమాయమ్మ హిందూ గర్ల్స్ జూనియర్ కాలేజి, గుంటూరు

ఆర్థిక గల అభ్యర్థినులుండి ఈ క్రింది పోస్టులకు దరఖాస్తులు కోరబడుచున్నవి

(i) ఫిజిక్సు, ఎకనామిక్సు హిందీ(ఇంటర్ జూనియర్ లెక్చరర్లు:—ఫిజిక్సు ఎకనామిక్సు హిందీ బోధించుటకు ఆయా సబ్జెక్టులలో మొదటిశ్రేణిలో కనీసపక్షం పోస్టుగ్రాడ్యుయేటు.

(ii) ఫిజికల్ డైరెక్టరు — రాష్ట్రములోని ఏ యూనివర్సిటీనుండివచ్చిన డిగ్రీ మరియు ఫిజికల్ ఎడ్యుకేషన్‌నందు డిగ్రీ లేక డిప్లమా.

(iii) గ్రాడ్యుయేట్ లైబ్రరియన్ — రాష్ట్రములోని ఏ యూనివర్సిటీనుండివచ్చిన డిగ్రీ మరియు లైబ్రరీ సైన్సునందు డిగ్రీ లేక డిప్లమా.

దరఖాస్తులు 12.10.1975 వతేదీలోపుగా చేరునట్లు పంపవలెను దరఖాస్తుయొక్క ప్రతిని గుంటూరు డి ఇ ఓ గారికి కూడా పంపవలెను.

(సం) డా. ఎస్. పుల్లిభార్గవరావు
గుంటూరు } ఎం బి బి ఎస్
24-9-75 } శక్రటరీ & కరస్పాండెంట్

కావలెను

ది అముదాలవలస కో ఆపరేటివ్ అగ్రికల్చరల్ అండ్ ఇండస్ట్రియల్ సొసైటి లిమిటెడ్,అముదాలవలస,
(సహకార సంచదార ఫ్యాక్టరీ)

టెండరు నోటీసు

తమ క్రింది వాహనమును విక్రయించుటకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి

(1) ఒక హిందూస్థాన్ అంబాసిడర్‌కారు 1970 తయారు,రిజిస్ట్రేషన్ నెం ఎ పి ఎక్స్ 2188. యదాతథస్థితిలో.

ఆసక్తిగల వారు టెండరు డిపాజిటు క్రింద రు. 200 లను స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, అముదాలవలస బ్రాంచిపై డిమాండ్ డ్రాఫ్టుద్వారాగాని లేక లోకముగా చెల్లించవలెను. టెండరు ఫారములు ఆఫీసువేళలలో రు. 2—00 లను చెల్లించి పొందవలెను. టెండర్లు నిరాకరించేహక్కు మాకు కలదు. టెండర్లు స్వీకరించుటకు చివరి తేది 10—10—75. వాహనమును ఏ పని రోజులో నైనను ఫ్యాక్టరీ ఆవరణలో తనిఖీ చేసుకొనవచ్చును.

(సం) కె. జనహర్‌లాల్ రెడ్డి,
మేనేజింగ్ డైరక్టరు

స్వర్ణోత్సవ సంవత్సరం
చేనేత పరిశ్రమలు
50 సంవత్సరాల అనుభవం
1925 1975
MADRAS MADRAS (REGD. TRADE MARK)
పళయకాట్ నంగు మార్
లుంగీలు
చేతి రుమాళ్లు
మద్రాస్ పళయకాట్ కంప



గుంతకలు మునిసిపాలిటి

టెండరు నోటీసు

Roc No. 2546/67 - C2
dt. 22—9—1975

ఈ క్రింద వివరించిన మున్సిపల్ సెకండరీ పాఠశాలలకు కావలసిన సామాన్యశాస్త్ర పరిశోధన పరికరములు సప్లయి చేయబడుటకై సీలువేసిన టెండర్లను, కమిషనరు మరియు స్పెషల్ ఆఫీసరు, గుంతకల్లు వారిచేగాని లేక వారిచే అధికారము పొందిన మరొక వ్యక్తిచేగాని తేది 16—10—1975 సాయంకాలము 4—00 గంటలకు అందుకొనబడి అదే దినము సా. 4—30 గంటలకు ఆ సమయమునందు హాజరైయున్న టెండర్ల సమక్షమున తెరువబడును. టెండరుతో కూడ రూ. 500 టెండరు డిపాజిట్టు కూడా పంపవలెను. టెండరు డిపాజిటు పంపనటువంటి టెండర్లు అంగీకరించబడవు. ఇందుకు సంబంధించిన వివరములు మరియు షెడ్యూలు, ఆఫీసు పనిదినములలో ఈ ఆఫీసునందు గల, పురపాలక ఖాజానాలో తేది 15—10—75 నాడుగాని లేక అంతకు ముందుగాని పెట్టు ఒకటికి, రు 5 వంతునచెల్లించి పొందవచ్చును.

క్ర. నెం.	పాఠశాల యొక్క పేరు	సామగ్రి విలువ
1.	పురపాలక బాలికల ఉన్నత పాఠశాల.	రు. 800
2.	పురపాలక, బాలికల ఉన్నత పాఠశాల.	200

(సం) వెంకటసుబ్బయ్య,
కమిషనర్ & స్పెషల్ ఆఫీసర్, గుంతకల్లు.

పేద గ్రామీణులకు అభివృద్ధి కార్యకలాపాల్లో ప్రమేయం

రోమ్, సెప్టెంబరు 26: ప్రపంచ ఆహార సమస్య పరిష్కరించేందుకు గ్రామాలలో మరియన్నకొలదీ ఉన్న పేదవారిని సంఘటిత పరిచి, అభివృద్ధి కార్యక్రమాలలో వారికి ప్రమేయం కలిగించాలి. సమితి ఆహార వ్యవసాయ సంస్థ వెలువరించిన నివేదిక ఒకటి ఈ విషయం తెలియచేసింది.

వారినిగురించి ప్రభుత్వం పట్టించుకోకపోవడం, వారి సంఖ్యను గురించి, పెరుగుతున్న పరిస్థితుల గురించి సరైన సమాచారం లేకపోవడం వల్ల కార్మిక సంఘాలు వారివద్దకు వెళ్లలేక పోతున్నాయని ఈ సంస్థ నందులో పేర్కొన్నది.

ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ ప్రతినిధులతో మూడ అంతర్జాతీయ కార్మిక సంస్థల అధికారుల జరిపిన నాల్గవ వార్షిక సమావేశంలో ఈ విషయాలు వెల్లడైనాయి. నేరి ఈ సమావేశం గత వారంలో జరిగింది.

"కొన్ని ఆసియా దేశాలలో గ్రామీణ కార్మికులలో 5 శాతం మాత్రమే సంఘటిత పరచబడ్డారు" అని ఈ సంస్థ సలహాదారు బెగ్గ్ ర్డ్ వాన్ హెక్ తెలియ చేశారు. ఈయన నెదర్లాండ్సుకు చెందిన వారు. అభివృద్ధి కార్యకలాపాలలోనికి గ్రామాలలోని పేదలను తీసు రావడానికి ఎలాంటి పద్ధతులు అవసరం అన్న విషయాన్ని పునాదియన అధ్యయనం చేస్తున్నారు.

వరద బాధితులకు విరాళాలు: ప్రధాని విజ్ఞప్తి

బొంబాయి, సెప్టెంబరు 26: వరదలకు గురైన ప్రాంతాల ప్రజల సహాయపడటానికి దేశవ్యాప్తంగా ప్రజలు పెద్ద పెట్టున విరాళాలను అందజేయాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు ఒకసారి విజ్ఞప్తి చేశారు.

ఆమె అఖిలభారత చలనచిత్ర నిర్మాతల సంఘానికి ఒక సందేశాన్ని ఇస్తూ వరదలు మన దేశంలోని విస్తీర్ణ ప్రాంతాలలో విస్తృతమైన నష్టాన్ని, కడగండ్లను తెచ్చిపెట్టాయని లక్షలాది మంది ప్రజలకు తిండి, బట్టలు, వందలు అత్యవసరంగా కావలసి వున్నదని చెప్పారు.

వారి ఇళ్ళను తిరిగి నిర్మించాల్సి వున్నదని, వారి పొలాలు దున్నడానికి విత్తనాలివిగా తయారయ్యాయని, ఇతర ప్రాంతాల ప్రజలు వారి ఆదుకోవాలని. ప్రభుత్వ కృషికి తోడ్పడాలని ఆమె కోరారు.

జాతీయ సహాయనిధి సహాయార్థం రేపు బొంబాయిలో జరిగే వరద సహాయ ఉద్యమానికి ఆమె శుభాకాంక్షలను తెలియజేశారు.

తమిళనాడు లాటరీ బహుమతి పైత గాదా

మద్రాసు, సెప్టెంబరు 25: తమిళనాడు రాఫిల్ చివరి డ్రాలో మొదటి బహుమతి లభించిన టిక్కట్టుగురించి సేలం మోటార్ మెకానిక్ ఒకడు స్థానిక మేజిస్ట్రేటు కోర్టులో ఒక తగాదా లేవదీశాడు.

స్థానిక టీ దుకాణదారుడు మొదటి బహుమతి తనకు రావాలని చెపుతున్న ఆరాఫిల్ టిక్కట్టు తనవుంచి దొంగిలించేనని కనుక ఆ బహుమతి సొమ్ము అతనికి చెల్లించరాదని కోర్టులో దాఖలుచేసిన దరఖాస్తులో పేర్కొన్నాడు.

తాను మొత్తం 13 రాఫిల్ టిక్కెట్లు కొన్నానని మొదటి బహుమతి లభించిన టిక్కట్టు అందులో ఒకటని, వాటిని తాను ఒక లారీలో ఉంచగా సెప్టెంబరు 14 న వాటిని ఎవరో దొంగిలించారని ఆతడు తెలియచేశాడు. కోర్టు వారు తన కేసు విచారించి తీర్పు ఇచ్చేంతకు ఆ బహుమతి సొమ్ము టీ దుకాణదారునికి చెల్లించకుండా 'స్టే' ఉత్తర్వు జారీ చేయమని తన దరఖాస్తులో కోరాడు. తన టిక్కెట్టు దొంగిలింపబడిన విషయం పోలీసులకు ఫిర్యాదు చేసి ఉన్నానని చెప్పాడు.

ఈ డ్రా ఫలితాలు 12 వ తేదీన వెలువడ్డాయి. మొదటి బహుమతిగల టిక్కట్టు సేలంలోని ఒకబాంకులో దానిని ఆ టీ అంగడి వాడుడిపాజిట్ చేశాడు.

బిటిష్ బృందంచే ఎవరెస్ట్ ఆరోహణ

ఖట్మాండూ, సెప్టెంబరు 26: బ్రిటన్‌కు చెందిన డవుగల్ హాస్టన్, బోగ్‌స్కాట్ ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించినట్లు లుక్కడ ఒక ప్రకటన జరిగింది. నైఋతిమార్గంలో శిలాభాగంపై యీ శిఖరాన్ని ఆరోహించిన పర్వతారోహకులలో వీరే ప్రథములని చెప్పబడుతున్నది.

హాస్టన్ వయస్సు 32 సంవత్సరాలని, స్కాట్ 33 ఏళ్ళ ప్రాయంవాడనీ నేపాల్ విదేశాంగశాఖ వెల్లడించింది. వీరు యీ సాయింత్రం 6 గంటలకు (స్థానికపాలమానం) శిఖరాగ్రం చేరుకున్నట్లు యీ ప్రకటన తెలిపింది.

ఎవరెస్ట్ శిఖరారోహణ చేసిన బృందాలలో యిది తొమ్మిదివది. నైఋతిమార్గంలో శిఖరాన్ని అధిరోహించటానికి యింతకు అయిదు పార్లు ప్రయత్నాలు జరుగగా యిప్పుడు వీరి యత్నం ఫలించింది.

లంచం పట్టిన టిక్కెట్ కలెక్టర్లసస్పెన్షన్

హైదరాబాదు, సెప్టెంబరు 25: టికెట్ ఎగ్జామినర్ ఒక ని, మరో స్క్వేడ్ టికెట్ కలెక్టర్ నుంచి దక్షిణమధ్య రైల్వేవారు తాత్కాలికంగా పనినుంచి తొలగించారు.

విజయవాడ డివిజన్‌లో గోదావరి ఎక్సుప్రెస్ స్లీపర్ కోచీ టికట్ ఎగ్జామినరు రిజర్వేషన్‌లేని ప్రయాణికులను తన అజమాయిషీలోఉన్న కోచి లో ఎక్కించుకు పోవడాన్ని రైల్వే విభా విభాగంవారు కనిపెట్టారు. అతనిని ఉద్యోగంనుంచి తాత్కాలికంగా తొలగించారు,

అలాగే బళ్ళారి స్టేషన్ టికట్ కలక్టరు పరిమితిమించిన లగేజీ తీసుకుపోతున్న ప్రయాణికునినుంచి లైసెన్సు కూలీ ద్వారా లంచం పుచ్చుకున్నందుకుగాను తాత్కాలికంగా ఉద్యోగంనుంచి తొలగించారు.

టిక్కట్లులేని ప్రయాణికుల నుంచి 3.58లక్షలు వసూలు

ఆగస్టులో దక్షిణమధ్యరైల్వేలో టిక్కట్లు లేని ప్రయాణికులు, బుక్‌చేయని లగేజీలమీద మొత్తం రు. 3.58 లక్షల వసూలైంది. ఈ వెలలో మొత్తం 944 సందర్భాలలో జరిగిన టిక్కట్లు పరిశీలనలో 15 587 మంది టిక్కట్లులేని ప్రయాణికులను, 12948 బుక్‌చేయని లగేజీలను పట్టుకుని ఈ సొమ్ము వసూలు చేశారు. ఇది ఒక్కరోజులో వసూళ్ళైన దానికంటే 23 వేల రూపాయలు అధికం.

1974 ఆగస్టులోకన్నా 1975 ఆగస్టులో 3 లక్షల టిక్కట్లు ఎక్కువ అమ్ముడైనాయి. ఇందువల్ల వసూళ్ళు రు. 43. 21 లక్షలు పెరిగింది.

ఈవెలలో 1906 సందర్భాలలో అలారం గొలుసును లాగి బండ్లను ఆపువేయడం జరిగింది. వీటిలో 1754 సందర్భాలు అక్రమంగా గొలుసు లాగినట్లే.

చీరాలలో రైలు వాగన్ నుంచి బియ్యందోపిడియత్నం

హైదరాబాదు, సెప్టెంబరు 26: చీరాల రైలుస్టేషన్‌లో నిలిచివున్న గూడ్సు బండిమీద పడి 50 మంది ముటా 24 వ తేదీన 10.15 గంటలకు వేగనులోని బియ్యం దోచుకోనారంభించారు. అది చూచిన రైల్వే స్టాఫ్ వారిని నవాలుచేయగా, అతని మీద రాళ్ళు రువ్వసాగారు. అతను ఆత్మసంరక్షణార్థం గాలిలోకి కాల్పులు జరుపగా వారు పారిపోయారు.

రైల్వే పోలిసుస్టేషన్‌లో కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నారు.

క్రొత్త రైల్వేస్టేషను ప్రారంభము

అనంతపురం, సెప్టెంబరు 25 : దక్షిణ రైల్వే ధర్మవరం—పాకాల లైనులో, రామానుజపల్లి అనే కొత్త రైల్వే స్టేషనుకు గుంతకల్లు డివిజనల్ సూపరింటెండెంటు శ్రీ ఎస్. ఎస్. కంటేశ్వరరావు ప్రారంభోత్సవం జరిపారు.

చెర్లోపల్లివారియొక్క శ్రమదానమువలన ఈ నూతన రైల్వే స్టేషను నిర్మించబడింది. ఇందుకు సహాయపడిన పార్లమెంటు మెంబరు శ్రీ పి. బయ్యపరెడ్డి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. శ్రీ మద్దు రామయ్య స్వాగతము చెప్పారు. ఈ స్టేషను వల్ల చెర్లోపల్లి, రామానుజపల్లి, దంతెలపల్లి వగైరా గ్రామాల వారికి చాల సౌకర్యము కలిగినది. శాసన సభ్యులు శ్రీ పి. వి. చౌదరి హాజరైనారు. (స్వ. వి.)

సికింద్రాబాద్-బెంగుళూరుమధ్య 1-2 తరగతుల పెట్టె

హైదరాబాదు, సెప్టెంబరు 25: దక్షిణ మధ్యరైల్వే, అక్టోబర్ 2 నుంచి సికింద్రాబాద్— బెంగుళూర్ టీ మధ్య మొదటి తరగతి— రెండవ తరగతులతో గూడిన ఒక రైలు పెట్టెను ప్రవేశపెడుతున్నది.

ఈ పెట్టెలో 8 మొదటి తరగతిబెర్తులు, 40 రెండవ తరగతి బెర్తులు వుంటాయి. దీనిని 98—97 వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్‌కు, 100—99 బెంగుళూర్ లింక్ ఎక్స్‌ప్రెస్‌కు తగిలిస్తారు. అక్టోబర్ 2 నుంచి సికింద్రాబాద్ నుంచి, అక్టోబర్ 3 నుంచి బెంగుళూర్ నుంచి ప్రవేశపెట్టబడుతున్న యీ పెట్టె, యిప్పుడు, సికింద్రాబాద్, బెంగుళూర్ మధ్య యీ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు జోడించబడుతున్న ఒక రెండవ తరగతి పెట్టెకు బదులుగా ఏర్పాటు చేయబడుతున్నది.

గోసానిపల్లెలో బడితెలతో దాడి: ఒకని మృతి

హైదరాబాదు, సెప్టెంబరు 26: గోసానిపల్లెలో తెలుగు మానికి నాగన్న మరో ఆరుగురు కలిసి 21 వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలప్పుడు బడితెలతో అక్రమంగా ఒకచోట దాడి తెలుగు లక్ష్మన్న, అతని కొడుకు కిష్టన్న అనే వారిపై పడి కొట్టారు.

ఫలితంగా కిష్టన్నను కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చగా, 24 వ తేదీన అతడు మరణించాడు. ఆ విషయాన్ని కిష్టన్న పోలీసులకు ఫిర్యాదు చేశాడు.



తాగండి
గోల్కొండ
ఇది మీకు హాయి నిస్తుంది
ఖర్చు తక్కువ!

పొగ త్రాగడం ఆరోగ్యానికి హానికరం.

UPSC Advt. No. 39

APPLICATIONS ARE INVITED FOR THE FOLLOWING POSTS

1 One Dy Educational Adviser (Genl), Education & S.W. Min. (*Post pmt apptt on temp basis*) (*Resvd for SC*). Pay Rs. 1500-60-1800-100-2000 (Revised). Age: Not exceeding 50 yrs. EQ II Cl Master's deg of recog univ. 10 yrs exp of teaching & educational admn. **Posts at S. Nos. 2 to 5 in Official Language (Legislative) Commn, Law Min** (*Posts temp likely to continue Indef*).

2 One Asstt Draftsman (Telugu). Pay Rs 1200-50-1600 (Revised). Age: Not exceeding 45 yrs. EQ: (i) Shd have 7 yrs exp as a member of a State Judicial Service or 7 yrs exp in a superior post in the legal deptt of a State, or 7 yrs exp in legal affairs or of statutory drafting or translation of statutes, rules & regulations in the Central Govt, or 7 yrs exp as a qualified legal practitioner or as a teacher of law (ii) Adequate proficiency in Telugu

3 One Asstt Draftsman (Bengali). Pay Rs 1200-50-1600 (Revised). Age: Not exceeding 45 yrs. EQ: (i) Same as (i) in item 2 above. (ii) Adequate proficiency in Bengali.

4. One Asstt Draftsman (Marathi) (*Resvd for SC, failing for ST & failing both unresvd*). Pay Rs 1200-50-1600 (Revised). Age: Not exceeding 45 yrs. EQ: (i) Same as (i) in item 2 above. (ii) Adequate proficiency in Marathi.

5. One Asstt Draftsman (Tamil) (*Resvd for ST, failing for SC & failing both unresvd*). Pay Rs 1200-50-1600 (Revised). Age: Not exceeding 45 yrs. EQ: (i) Same as (i) in item 2 above. (ii) Adequate proficiency in Tamil.

6. One Offcr-in-Charge, Tech Trg Centre, Supply & Rehab Min. (*Post temp likely to continue indef*). Pay Rs. 1100-50-1600 (Revised). Age: Not exceeding 45 yrs. EQ: Deg in Mech, Elect or Automobile Engg. 5 yrs exp in supervisory capacity in a workshop engaged in repairs/overhaul of heavy vehicles or in productions.

7 One Principal, Govt College, Port Blair, Andaman & Nicobar Admn. (*Post pmt*) (*Resvd for SC, failing for ST & failing both unresvd*). Pay Rs 1100-50-1600 (Revised). Age: Not exceeding 45 yrs. EQ: II Cl Master's deg of recog Univ. 10 yrs exp of teaching in college affiliated to recog Univ. (Relaxable to 5 yrs in case of persons possessing a Doct deg).

8. One Psychiatrist (Hospital for Mental Diseases, Shahdara, Delhi), Health & F.P. Min. (*Post temp likely to continue indef*) (*Resvd for ST, failing for SC*) Pay Rs 1100-50-1500-EB-60-1800 plus NPA at the following rates: 1 to 3 stages-Rs. 300; 4 to 6 stages-Rs. 350; 7 to 9 stages-Rs. 400; 10 to 12 stages-Rs. 450 & 13 to 14 stages-Rs. 500 p.m. Age Not exceeding 50 yrs. EQ: (i) A recog medical qual. (ii) Post-grad quals in Psychiatry e.g. M.D. with Psychiatry, M R C P. with Psychiatry, D.P.M. or eqv. (iii) 3 yrs work in respon position connected with the speciality.

9 One Associate Professor in Civil Engg, Pb Engg College, Chandigarh Admn (*Post temp likely to continue indef & be retained on pmt basis*). Pay Rs 800-50-1300/50-1600. Age: Not exceeding 40 yrs. EQ: (i) Doct in Civil Engg. (ii) 3 yrs teaching exp of deg classes *OR* (i) Master's deg in Civil Engg (ii) 5 yrs teaching, res, pract or design exp incl 3 yrs teaching exp of deg classes

10 Seven (incl 2 Anticipated) Jr Mining Geologists, Steel & Mines Min. (*Posts temp likely to continue indef*) (*Of the 7 posts, 5 firm & 2 anticipated, 1 firm post exclusively resvd for SC & 1 firm post resvd for SC, failing for ST & failing both unresvd. 1 firm & 1 anticipated posts exclusively resvd for ST*). Pay Rs. 700-40-900-EB-40-1100-50-1300 (Revised). Age: Not exceeding 35 yrs. EQ: (i) Dip of the Indian School of Mines & Applied Geology, Dhanbad, or Master's deg in Geology or Applied Geology. (ii) Trg in different aspects of prospecting for minerals & utilisation of minerals. (iii) 3 yrs exp in detailed prospecting & proving of minerals especially lead, zinc, copper, coal, iron & sulphur.

11. Three SSOs-II, Def Electronics Res Lab, Hyderabad, Def Min. (*Posts temp likely to continue indef*). Pay: Rs. 700-40-900-EB-40-1100-50-1300. Age: Pref below 30 yrs. EQ: (i) II Cl Bachelor's deg in Telecom Engg or M.Sc (Physics) with Electronics as a special subject. (ii) 2 yrs exp in the field of: *For 1st & 2nd posts*—Digital techniques as applied to Radar & Communication Systems. *For 3rd post*—Microwave antenna design & dev for Radar Systems.

12. One J.S.O., Central Forensic Sc Lab, New Delhi (*Post pmt*). Pay: Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200. Age: Not exceeding 30 yrs. EQ: M.Sc or its eqv deg in Botany, Zoology, Anthropology or Biochemistry. 3 yrs analytical & res exp in Zoology, Botany, Anthropology or Biochemistry.

13. Two J.S.Os, Def Electronics Res Lab, Hyderabad. Def Min. (*Posts temp likely to continue indef*). Pay: Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200. Age: Pref below 30 yrs. EQ: II Cl Bachelor's deg in Telecom Engg.

14. One Extra Asstt Dir, Ganga Basin Wing, Agri & Irrig Min. (*Post pmt, apptt on temp basis*) (*Resvd for SC, failing for ST & failing both unresvd*). Pay: Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200. Age: Not exceeding 30 yrs. EQ: Deg in Civil Engg. 2 yrs exp of irrigation or allied works.

15. One Asstt Statistical Offcr, Bureau of Statistics & Evaluation, Govt of Pondicherry (*Post temp likely to continue indef & resvd for SC*). Pay: Rs. 300-25-600, likely to be revised to Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200. Age: Not exceeding 35 yrs. EQ: (i) Master's deg in Statistics or Maths/Economics/Commerce (with Statistics) or deg with Maths/Statistics as a subject & 2 yrs post-grad trg in Statistics at recog instn. (ii) 2 yrs exp of statistical work involving collection, compilation & interpretation of statistical data.

16. Two Asstt Hydrogeologists, Central Ground Water Board (*Posts temp likely to continue indef*) (*Resvd for SC*). Pay: Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200. Age: Not exceeding 40 yrs. EQ: Master's deg in Geology or Applied Geology or Dip in Geology or Applied Geology from the Indian School of Mines & Applied Geology, Dhanbad, or eqv.

17. Three Pathologists, Municipal Corpn of Delhi (*2 posts pmt & 1 temp*) (*1 pmt post resvd for SC*). Pay: Rs. 600-40-1000-EB-50-1300 plus NPA @ 50% of pay subject to maximum of Rs. 600 p.m. Age: Not exceeding 45 yrs. Relaxable for Govt servants & Municipal employees. EQ: (i) A recog medical qual. (ii) Post-grad quals in Pathology e.g. M.D. (Path.), M.D. (Path. & Bact.), M.Sc. (Path.), M.Sc. (Path. & Bact.), Ph.D. (Path. & Bact.), D.Sc. (Path. & Bact.), D.C.P., D.P.B., D. (Bact.) or eqv. (iii) 3 yrs work in respon position connected with the speciality in case of post-grad deg holders & 5 yrs work in respon position connected with the speciality in case of dip holders.

18. Three Sr Anaesthetists, Municipal Corpn of Delhi (*1 post pmt & resvd for SC*) (*2 posts temp likely to be renewed on yr to yr basis*). Pay: Rs. 600-40-1000-EB-50-1300 plus NPA @ 50% of pay subject to maximum of Rs. 600 p.m. Age: Not exceeding 45 yrs. Relaxable for Govt servants & Municipal Employees. EQ: (i) A recog medical qual. (ii) Post-grad quals e.g., F.F.A.R.C.S., M.D./M.S. with Anaesthesiology as special subject, D.A. (R.C.P. & S.), D.A. or eqv. (iii) 3 yrs work in respon position connected with the speciality for post-grad deg holders or 5 yrs work in respon position connected with the speciality for post-grad dip holders.

19. Four Sr Gynaecologists (incl 1 Gynaecologist-cum-Medical Supdt, Girdhari Lal Maternity Hospital), Municipal Corpn of Delhi (*Posts pmt, 1 post of Gynaecologist to be filled on temp basis*) (*1 post each resvd for SC & ST*). Pay: Rs. 600-40-1000-EB-50-1300 (Pre-revised) plus NPA @ 50% of pay subject to maximum of Rs. 600 p.m. Age: Not exceeding 45 yrs. Relaxable for Govt servants & Municipal employees. EQ: (i) A recog medical qual. (ii) Post-grad quals in Gynaecology like M.D., M.O., M.R.C.O.G., F.R.C.S. or M.S. (Gynaecology), D.G.O., D.R.C.O.G. or eqv. (iii) 3 yrs work in respon position connected with the speciality in the case of post-grad deg holders & 5 yrs work in respon position connected with the speciality in the case of post-grad dip holders.

20. One Photographic Offcr, Dte of Public Relations, Def Min. (*Post pmt, apptt on temp basis*). Pay: Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200. Age: Not exceeding 35 yrs. EQ: Matric or eqv. 3 yrs exp in various branches of Photography incl exp in press photography in a news or publicity orgn of standing, with good theoretical & pract knowledge of dark room work.

21. Two Lecturers, Nehru Homoeopathic Medical College & Hospital, Delhi Admn. (*Posts temp likely to continue*) (*1 post resvd for SC, failing for ST & failing both unresvd*) (*Other post resvd for ST, failing for SC & failing both unresvd*). Pay: Rs. 400-400-450-30-600-35-670-EB-35-950 (Pre-revised) Age: Not exceeding 35 yrs. EQ: Deg in Homoeopathy or 4 yrs Dip in Homoeopathy from recog Homoeopathic Faculty or Board or eqv. 5 yrs standing in the profession out of which 3 yrs shd be teaching exp as a Demonstrator/Asstt Lecturer.

22. One Sr Instructor, Def Instt of Fire Res, New Delhi, Def Min. (*Post temp likely to continue indef*). Pay: Rs. 650-30-740-35-880-EB-40-960. Age: Not exceeding 35 yrs. EQ: Graduateship or Associateship of the Instn of Fire Engrs, London or eqv tech quals. 5 yrs exp in respon capacity in Defence/Civil Fire Brigade.

23. Two Sr Tech Asstts, Dte of Adult Education, Education & S.W. Min. (*Posts pmt, apptt on temp basis*) (*1 post resvd for SC*). Pay: Rs. 550-25-750-EB-30-900. Age: Not exceeding 30 yrs. EQ: II Cl Master's deg. 3 yrs exp in collection, tabulation, analysis & interpretation of res data.

24. One Asstt Programmer, Dte Genl of Supplies & Disposal, New Delhi (*Post temp, likely to be retained on pmt basis*) (*Resvd for ST, failing for SC & failing both unresvd*). Pay: Rs. 325-15-476-EB-20-575, likely to be revised to Rs. 550-25-750-EB-30-900. Age: Not exceeding 30 yrs. EQ: (i) Master's deg in Statistics or Maths/Economics/Commerce (with Statistics). *Or* Deg with Maths or Statistics or Economics as a subject plus recog Dip obtained after 2 yrs post-grad trg in Statistics. (ii) 2 yrs exp of statistical work involving collection, compilation & interpretation of statistical data or 1 yr exp in electronic data processing. (iii) Trg in Computer Programming on Electronic Computer pref H-400.

25. One Lady Head of Deptt (Interior Decoration), Women's Polytechnic, Delhi Admn. (*Post pmt, apptt on temp basis*). Pay: Rs. 1100-50-1600 (Revised). Age: Not exceeding 40 yrs. EQ: Deg in Commrcl Art with specialisation in Interior Decoration & Display. 3 yrs professional exp in Interior Decoration & Display.

Posts at S. Nos. 26 to 28 in the Tribhuvan Univ, Kathmandu, Nepal, External Affairs Min. (*Posts temp & expected to last for 2 yrs*).

26. One Professor in Economics. Pay: Rs. 1000-50-1500. (Proposal to revise the pay scale in accordance with Univ Grants Commn recommendation is under consideration of Govt). Age: Not exceeding 50 yrs. EQ: (i) II Cl Master's deg in Economics. (ii) Doct in Economics with specialisation in Public Finance, Micro & Macro Economics. (iii) 10 yrs teaching exp, of which 3 yrs in teaching post-grad classes.

27. One Lecturer in Geology. Pay: Rs. 400-30-640 (Proposal to revise the pay scale in accordance with Univ Grants Commn recommendation is under consideration of Govt). Age: Not exceeding 45 yrs. EQ: (i) II Cl Master's deg in Geology. (ii) Doct in Geology with specialisation in Himalayan Geology with Paleontology. (iii) 5 yrs teaching exp, of which 2 yrs in teaching post-grad classes.

28. One Reader in Zoology. Pay: Rs. 700-40-1100 (Proposal to revise the pay scale in accordance with Univ Grants Commn recommendation is under consideration of Govt). Age: Not exceeding 50 yrs. EQ: (i) II Cl Master's deg in Zoology. (ii) Doct in Zoology with specialisation in Entomology. (iii) 10 yrs teaching exp, of which 3 yrs in teaching post-grad classes.

CORRIGENDA

I. Two Asstts (Legal), Law Min. (*Posts temp likely to continue indef*) (*Resvd for ST, failing for SC & failing both unresvd*). Reference Item 24 of Commission's Advt No. 35 published on 30.8.75. Pay: Rs. 425-15-500-EB-15-560-20-700-EB-25-800 (Revised). Age: Not exceeding 30 yrs on 29.9.75. EQ: (i) Deg in Law. (ii) Shd have 3 yrs exp of legal work in the legal deptt of a State. *Or* Shd be a Central Govt servant who has had 4 yrs exp in Legal Affairs. *Or* Shd be a qualified Legal Practitioner. It is notified for general information that the number of posts has since been increased from 2 to 3. The addl post exclusively resvd for SC. Age not exceeding 30 yrs on 27.10.75. Other conditions remain unchanged. Closing date for receipt of applications extended to 27.10.75 (10.11.75 for applicants from abroad and for those in the Andaman & Nicobar Islands & Lakshadweep). Those who have already applied need not apply again.

II. J.S.Os, Central Instt of Indian Languages, Mysore. Reference Items 4 to 7 of Commission's Advt No. 36 published on 6.9.75. It is notified for general information that the nomenclature of the posts may be read as "J.R.Os" and not "J.S.Os"

CLOSING DATE FOR RECEIPT OF APPLICATIONS IN UPSC OFFICE : 27.10.75 (10.11.75 for candidates abroad, Andaman & Nicobar Islands & Lakshadweep).

★ The above gives abridged information of posts, etc. For details and application forms, write Secretary, Union Public Service Commission, New Delhi-110011, with unstamped self-addressed envelope (23 x 10 cm) giving name of post, item & Advt No. No notice will be taken of Postal Orders enclosed with requests for application forms.
★ Age on 27.10.75 (age concession for displaced persons, SC, ST & Govt servants unless stated otherwise).
★ Qualifications relaxable at Commission's discretion.
★ Higher initial pay may be given according to qualifications.
★ Fee in Indian Postal Order for Rs. 8 (Rs. 2 for SC & ST) to be enclosed with application duly filled in. Candidates abroad pay fee to Indian Embassy.

ABBREVIATIONS : SC—Scheduled Castes; ST—Scheduled Tribes; Resvd—Reserved; EQ—Essential Qualifications

INDIAN ECONOMIC SERVICE/INDIAN STATISTICAL SERVICE EXAMINATION, 1976
TO BE HELD FROM 28TH JANUARY, 1976
Notified on : 9th August, 1975.
Closing date : 6th October, 1975 (20th October, 1975 for candidates abroad).

davp 560 (27)/75

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29. Editor : S. Radhakrishna, Phones : 36992, 35867.

గంటల పంచాంగం

శ్రీ రాక్షస సం. భాద్రపదబహుళ సప్తమి 1975 సెప్టెంబరు 27 శనివారం బహుళ సప్తమి తె. 5.23, రోహిణి వ. 8.06, వర్జ్యం వ.1.54 ం 3.34కు. 1975 సెప్టెంబరు 28 ఆదివారం బహుళ అష్టమి తె. 4—57, మృగశిర వ. 8.58 వర్జ్యం సా. 5.24 ం 7.00కు

ఆంధ్రపత్రిక

ఒరు లేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్.
(మహాభారతము.)

శ్రీ రాక్షస సం. భాద్రపద బహుళ సప్తమి
శ నివారం

అధికార భాషగా తెలుగు

అధికార భాషగా తెలుగును వినియోగంలోకితెచ్చే ఉద్దేశంతో అధికార భాషా చట్టాన్ని రాష్ట్రశాసన సభ ఆమోదించి పది సంవత్సరాలు కావస్తున్నది. ఈ పది సంవత్సరాల వ్యవధిలోనూ, తెలుగును అధికార భాషగా చెయ్యడానికి ప్రభుత్వం చేసిన కృషి వింత అని పరిశీలిస్తే, డిగ్రీ స్థాయివరకూ బోధనా భాషగా చెయ్యడం మినహా, దైనందిన పరిపాలనా వ్యవహారాలలో తెలుగుకు తగిన స్థానం కల్పించలేకపోయిందనే చెప్పవచ్చు. తాలూకా స్థాయిలో తెలుగును అధికారభాషగా వాడాలని ప్రభుత్వం ఉత్తర్వు చేసినప్పటికీ ఆ ఉత్తర్వులు సరిగా అమలు జరగడంలేదని ఫిర్యాదులు ఇప్పటికీ వినిపిస్తున్నవి. ఇక ఈ ఏడాది రాక్షస ఉగాదిమంచి జిల్లా స్థాయిలో అధికార భాషగా తెలుగును ఉపయోగించాలని ప్రభుత్వం నిర్ణయించినా ఇప్పటి కింకా అందుకుసంబంధించిన ఉత్తరువులు జారీకాలేదనే తెలుస్తున్నది. ఈ పరిస్థితిలో ఇప్పుడు శ్రీవావిలాల గోపాలకృష్ణయ్య అధ్యక్షతన ఏర్పాటైన ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం, వచ్చే నవ సంవత్సర ఉగాదినుంచి రాష్ట్రస్థాయి కార్యాలయాలన్నిటిలో నూ తెలుగును ప్రవేశపెట్టాలని, ప్రభుత్వానికి సిఫార్సుచేసింది. అంతేగా కర్యాష్టంలో తెలుగును అధికార భాషగా శాసనేతర అంశాలకే పరిమితం చేయక నిబంధనలను సడలించి అన్ని అంశాలకు, వెంటనే ఉపయోగించాలని హైకోర్టుకు దిగువన అన్ని న్యాయస్థానాలలోనూ తెలుగును వాడాలని సూచించింది. నిజానికి ఈ సంఘ సిఫార్సులు కొత్తవేమీ కావు. నాలుగేళ్లకితం అధికార భాషా సమీక్షా సంఘం ఒకటి ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలోకూడా రాష్ట్రస్థాయిలో ఫలానా గడువులోగా తెలుగును ప్రవేశపెట్టాలని సూచించడం క్రింది కోర్టులలో తెలుగు వినియోగానికి సత్వర చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఆ సిఫార్సులపై ప్రభుత్వం కొన్ని ఉత్తరువులు జారీ చేసినా, వాటిలో చాలా ఉత్తరువులు గానే మిగిలిపోయినట్లు తెలియవచ్చింది. మరి ఇప్పుడు వావిలాల సంఘం చేసిన సిఫార్సులనైనా ప్రభుత్వం శ్రద్ధగా పాటిస్తుందో, వాటిని అమలు జరపడానికి ఎంత వ్యవధి తీసుకుంటుందో చెప్పలేము.

అధికార భాషా సంఘం చేసిన సిఫార్సులను అమలు జరపడంలో ప్రభుత్వానికి కొన్ని చిక్కులు ఎదురయ్యే మాట నిజం. ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాలలో తెలుగు భాషలో మంచి అభినివేశంగల అధికారులు లేకపోవడం, కొద్దో గొప్పో వున్నా, వ్రాతకోతలకు కావలసిన పారిభాషిక పదజాలం తగినంతగా వారికి అందుబాటులో లేకపోవడం, ఈ అన్నింటినిమించి తెలుగుపై పుస్తకాలు, సంక్షిప్త లేఖికులు గాని తగిన సంఖ్యలో లేకపోవడం మొదలైన లోపాలవల్ల ప్రభుత్వ వ్యవహారాలను తెలుగులో నిర్వహించలేని పరిస్థితి కొనసాగుతున్నదని చెప్పవచ్చు. మామూలు పరిపాలనా వ్యవహారాలలోనే ఇంత ఇబ్బందివున్నప్పుడు శాసనాల విషయంలో న్యాయస్థానాల విషయంలో ఇక చెప్పనే అక్కరలేదు. ఇప్పుడు ప్రభుత్వ శాసనాలు, చట్టాలు తెలుగులో అనువదింపబడుతున్నా అవి ప్రామాణికమైన అనువాదాలుగా గుర్తింపబడటం లేదు. న్యాయస్థానాలలో తెలుగువినియోగించాలంటే ముందు ఇప్పుడున్న చట్టాలను, అర్థ నిర్ణయంలో అనుమానానికి తావులేనంత ప్రామాణికంగా అనువాదాలు చేయడం ముందు ముందుచేసే చట్టాలన్నింటిని తెలుగులో రూపొందించడం అవసరమౌతుంది. దీనికితోడు వాదప్రతివాదాలు నిర్వహించే న్యాయవాదులు, తీర్పులు డిక్రీలు ఇచ్చే న్యాయమూర్తులు న్యాయశాస్త్రానికి సంబంధించిన తెలుగు పరిజ్ఞానాన్ని బాగా పెంపొందించుకోవలసి వుంటుంది.

ఇన్నీ ఆచరణలో ఎదుర్కోవలసివచ్చే ఇబ్బందులు. అయితే ఇవన్నీ తీరిపోయి, అన్ని హంగులు సమకూర్చుకున్న తర్వాతనే అమలు జరుపుకోవాలని కూర్చుంటే, అధికార భాషగా తెలుగు అమలులోకి రావడానికి మరికొన్ని దశాబ్దాలు పట్టినా ఆశ్చర్యం లేదు. శ్రీ వావిలాల సంఘం అన్నట్లు నిర్ణయాన్ని అమలు జరుపుకుంటూపోతే, సాధన సంపత్తి దానంతటదే సమకూరుతుంది. కావలసినదల్లా చిత్తశుద్ధి, పట్టుదల.

అక్టోబరు 1 నుంచి అగ్గిపెట్టెలపై ఎక్సైజు పట్టీలు: ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26: విద్యుత్‌తో నడవని అగ్గిపెట్టెల తయారీ సంస్థలు తయారు చేసే అగ్గిపెట్టెల మీద అక్టోబరు 1 నుంచి తిరిగి ఎక్సయిజు కాగితం పట్టీ తగిలించాలని ప్రభుత్వం నిశ్చయించింది.

విద్యుత్‌తో నడిచే వెస్టరన్ ఇండియా మేచ్ కంపెనీ వారి బారెల్లీ (యు.పి.), అంబర్నాథ్ (మహారాష్ట్ర), మదరాసు (తమిళనాడు), కలకత్తా (పశ్చిమ బెంగాల్) కర్మాగారాల లోను, దిబ్రూఘర్ లోని అస్సాం మేచ్ కంపెనీ కర్మాగారంలోను తయారయ్యే అగ్గిపెట్టెల మీద తగిలించనవసరం లేదు.

అక్టోబరు 1 న అగ్గిపెట్టెలు తయారు చేసేవారు, స్టాకిస్టులు, అమ్మకం ఏజంట్లు, టోకు వర్తకులు అంధరూ తమవద్దగల అగ్గిపెట్టెల సరుకు నిల్వను గురించిన వివరాలను స్థానిక ఎక్సయిజు అధికారులవద్ద దాఖలు చేయాలి. ఇటు విద్యుత్ వాడకంతో నిమిత్తం లేకుండా తయారయిన అగ్గిపెట్టెల నిల్వ ఉన్నవారు, ఐ ఆర్ రెండు కాల వరుకు నిల్వ ఉన్న వారూ కూడా ఈ వివరాలు దాఖలు చేయాలి. ఇలా ఎక్సైజు పట్టీలేని అగ్గిపెట్టెల నిల్వలను డిశంబరు 1 లోగా వారు ముందు అమ్మి వేయాలి. ఆ తర్వాత ఉండే నిల్వలు ఎక్సైజు చెల్లించని పరుకుగా పరిగణించి అధికారులు చర్య తీసుకుంటారు.

ఎక్సైజు పట్టీలేని అగ్గిపెట్టెల అమ్మకాల వివరాలు విడిగా అంతవరకూ చూపించాలి. ఈ విషయం ఒక పత్రికా ప్రకటనలో ప్రభుత్వం తెలియజేసింది.

పేరు మార్చుకుంటే జైలు శిక్ష

హైదరాబాదు, సెప్టెంబరు 26: ఒక వ్యక్తి తాను అందరికీ మామూలుగా ఏ పేరుతో తెలుసునో ఆ పేరుకాక మరో పేరు పెట్టుకున్న, వాడుకున్నా అతడు 1971 లో రూపొందించబడిన భారత రక్షణ ఆంతరంగిక భద్రతా నిబంధనలలోని 35 వ నిబంధనక్రింద శిక్షార్హుడవుతాడు. అతడు తన పేరును మార్చుకోవాలంటే ఒక నిర్ణీత పద్ధతిని అవలంబించాల్సివుంటుంది.

ఈ నిబంధనలోని అంశాలను ఉల్లంఘించే వ్యక్తికి రెండేళ్లవరకు జైలు శిక్షకాని జరిమానాకాని ఆ రెండూకాని విధిస్తారు.

ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో అరెస్టు కాకుండా తప్పించుకోవడానికి చాలామంది విధ్వంసకారులు అజ్ఞాతంగా వుంటున్నట్లు అధికారుల దృష్టికి వచ్చింది. వీళ్లు మారు పేర్లతో పని చేయడానికి ప్రయత్నించవచ్చును.

ప్రాచీన భారతదేశంలోని పరిశ్రమలు-కళలు

ప్రస్తుతం భారతదేశం వ్యవసాయ ప్రాధాన్యమైన దేశంగా పేర్కొనబడినా ప్రాచీనకాలంలో పారిశ్రామిక ప్రగతిని ఎంతగానో సాధించింది. ఆంగ్లేయులు, పోర్చుగీస్‌వారు, ఫ్రెంచివారు మొదలైన విదేశీయులు మనదేశం నుంచి వస్తువుల్ని కొనుగోలు చేసే ఉద్దేశ్యంతో మొదట మన దేశానికి వచ్చారు.

భారతదేశంలోని అనాటి పరిశ్రమల్ని గ్రామీణ పట్టణ పరిశ్రమలుగా విభజించవచ్చును. గ్రామ ప్రాంతాల్లో పనిచేసే గ్రామీణులు గ్రామీణ పరిశ్రమల్లో పని చేసేవారు. గ్రామాలు స్వయం పోషకంగా ఉండటానికి ఈ పరిశ్రమలు పనిచేయబడేవి. మేలురకమైన వస్త్రాల్ని లుతర నివాస వస్తువుల్ని పట్టణ పరిశ్రమలు ఉత్పత్తి చేసేవి. ఈ వస్తువులకు రాజులు, రాజోద్యోగులు ధనికులనుంచీ గిరాకీ ఉండేది. కొన్ని వస్తువులు విదేశాలకు ఎగుమతి చేయబడేవి. నగరప్రాంతాల్లోని పారిశ్రామిక వస్తువులు కళాత్మకంగా వుంటూ తుష్టి గుణాన్నికూడకలిగి వుండేవి. కొన్ని వస్తువులు ప్రపంచఖ్యాతిని పొందగలిగాయి.

చేతి పరిశ్రమలన్నింటిలో వస్త్ర పరిశ్రమ చాలా ముఖ్యమైంది. వస్త్ర పరిశ్రమలో నూలు వస్త్రాలు తయారీయింకనూ ప్రసిద్ధి చెందింది. ఈ పరిశ్రమ దేశమంతటా వ్యాపించి ఉండేది. మజిలిన్‌లు అనబడే సన్నని నూలువస్త్రాలు ఢాకాలో తయారుచేయబడేవి. 1880 వరకు రాజస్థానాలు ఉచ్చరతలో వున్నందున మజిలిన్‌ల ఉత్పత్తి అధికంగా జరిగేది. 20 గజముల పొడవు, ఒక గజము వెడల్పుగల మజిలిన్ వస్త్రము వేలిఉంగరం ద్వారా బయటకు తీయబడిందని దాన్ని 6నెలలకాలంలో తయారుచేశారని టి.ఎన్. ముఖర్జీ వ్రాశాడు.

భారతదేశమంతటా నాణ్యమైన నూలు వస్త్రాలు తయారుచేయబడేవి. లక్నో, అహ్మదాబాద్, నాగపూర్, మధుర, సేలం మొదలగు నగరాల్లో ఉరకరాలైన నూలు బట్టలు తయారుచేయబడేవి. పేరాది స్త్రీలు నూలు వడుకుటను నిత్య కృత్యంగా స్వీకరించారు. చేనేత అనాదు ఒక జాతీయపరిశ్రమగా వెలుగొందేది.

నూలువస్త్రాల తరువాత పేర్కొనదగింది సిల్కు వస్త్రాలు ఉత్పత్తి. బెంగాల్‌లోని ముర్షిదాబాద్, మాల్దా నగరాల్లోనూ, బెనారస్, పూనా, అహ్మదాబాద్ మొదలగు లుతర పట్టణాల్లోను వివిధ ములగు సిల్కు వస్త్రములు తయారు చేయబడేవి.

కాశ్మీరు, లూడియానా, అమృతసర్‌లు ఉన్ని వస్త్రాలకు కేంద్రాలుగా పేరు పొందాయి. బరోపా ఖండమంతటా ఈ కాలువల నాణ్యత గుర్తింపబడడమే కాకుండా ఫ్రాన్స్ దేశంలో వీటికి హెచ్చు గిరాకీ ఉండేది.

క్రమక్రమంగా ఈ పరిశ్రమ ప్రెంచి వర్తకుల అధినంలోకి పోయి 1870లో జరిగిన ఫ్రెంచి—జర్మనీ యుద్ధంతో క్షీణించడం మొదలుపెట్టింది. 1895వ సంవత్సరంనాటికి భారతదేశంలోని ఉన్ని పరిశ్రమ నామమాత్రపు పరిశ్రమగా ఒక గతస్మృతిగా మాత్రమే మిగిలింది.

వస్త్ర పరిశ్రమలతోపాటు మన దేశంలో లోహ పరిశ్రమలు కూడా ఉండేవి. కంచు, ఇత్తడి పరిశ్రమలకు కాశీ దేశమంతటికీ పేరుపొందింది. నాసిక్, పూనా హైదరాబాద్, విశాఖపట్టణం, తంజావూర్ నగరాల్లో కూడా పై పరిశ్రమలు ఉండేవి. రాజపుత్ర స్థానంలోని కొన్ని నగరాల్లో బంగారు నగల తయారీ శిల్పనిర్మాణం, నగిషీ మొదలగు పరిశ్రమలు ఉండేవి.

బంగారు వెండి తీగలను తయారు చేయుట, చలువరాతి వస్తువులు, గంధపు వస్తువులు, చర్మ పరిశ్రమ, కాగితములు తయారీ, సుగంధ వస్తువులు తయారీ మొదలగు పరిశ్రమలు దేశంలోని ముఖ్యకేంద్రాల్లో నిర్వహింపబడేవి.

పై సూరు, చోటానాగపూర్, మధ్యప్రదేశ్‌లలో యినుమును కరిగించే పరిశ్రమలు ఉండేవి. నౌకానిర్మాణం కూడా జరిగేది. సాల్ట్‌పీటర్‌లేక పెట్లుప్పు తయారు చేయబడేది.

మన పరిశ్రమలలో శ్రమ విభజన పరిమితంగా ఉండేది. కొన్ని పరిశ్రమలు కేంద్రీకృతధోరణిని సూచించేవి. కొన్ని ప్రదేశాలు కొన్ని ప్రత్యేక వస్తువులు ఉత్పత్తికి పేరుపొందినవి. చేతి పరిశ్రమల ఉత్పత్తికి స్థానికమగు గిరాకీఉండేది. పారిశ్రామిక వస్తువులకు గల గిరాకీ తక్కువగా ఉండుటవలన పరిశ్రమల పరిమాణం చిన్న తరహాలోవుంటూ అభివృద్ధి మందకొడిగా ఉండేది.

గ్రామీణ పరిశ్రమల నిర్వహణ పురాతన పద్ధతిలో ఉండేది. నగర పరిశ్రమలు ఉన్నత ప్రమాణంలో నడుపబడేవి. వీటి నిర్వహణలో వర్తకశ్రేణులు(గిల్డ్‌లు) బాగా పని చేసేవి.

పరిశ్రమలోని ఉత్పత్తిదారుయొక్క ఆర్థిక స్తోమత తక్కువ. అందుచే వియోగదార్లు లేక వర్తకులు సమకూర్చే ఉత్పాదకాల్ని ఉపయోగించి వారి సూచనల మేరకు వస్తువుల్ని తయారుచేసేవాడు. ఏది ఏమైనా ప్రాచీన కాలంలో భారతదేశంలోని పరిశ్రమల నిర్వహణ క్రమ పద్ధతిలో ఉండేది. గిరాకీ కొనసాగునంతవరకు పరిశ్రమలు ఉచ్చరతలో ఉండేవి.

శ్రీ కె. వి. కె. రావు

ఈ కాలువల నాణ్యత గుర్తింపబడడమే కాకుండా ఫ్రాన్స్ దేశంలో వీటికి హెచ్చు గిరాకీ ఉండేది.

క్రమక్రమంగా ఈ పరిశ్రమ ప్రెంచి వర్తకుల అధినంలోకి పోయి 1870లో జరిగిన ఫ్రెంచి—జర్మనీ యుద్ధంతో క్షీణించడం మొదలుపెట్టింది. 1895వ సంవత్సరంనాటికి భారతదేశంలోని ఉన్ని పరిశ్రమ నామమాత్రపు పరిశ్రమగా ఒక గతస్మృతిగా మాత్రమే మిగిలింది.

వస్త్ర పరిశ్రమలతోపాటు మన దేశంలో లోహ పరిశ్రమలు కూడా ఉండేవి. కంచు, ఇత్తడి పరిశ్రమలకు కాశీ దేశమంతటికీ పేరుపొందింది. నాసిక్, పూనా హైదరాబాద్, విశాఖపట్టణం, తంజావూర్ నగరాల్లో కూడా పై పరిశ్రమలు ఉండేవి. రాజపుత్ర స్థానంలోని కొన్ని నగరాల్లో బంగారు నగల తయారీ శిల్పనిర్మాణం, నగిషీ మొదలగు పరిశ్రమలు ఉండేవి.

బంగారు వెండి తీగలను తయారు చేయుట, చలువరాతి వస్తువులు, గంధపు వస్తువులు, చర్మ పరిశ్రమ, కాగితములు తయారీ, సుగంధ వస్తువులు తయారీ మొదలగు పరిశ్రమలు దేశంలోని ముఖ్యకేంద్రాల్లో నిర్వహింపబడేవి.

పై సూరు, చోటానాగపూర్, మధ్యప్రదేశ్‌లలో యినుమును కరిగించే పరిశ్రమలు ఉండేవి. నౌకానిర్మాణం కూడా జరిగేది. సాల్ట్‌పీటర్‌లేక పెట్లుప్పు తయారు చేయబడేది.

మన పరిశ్రమలలో శ్రమ విభజన పరిమితంగా ఉండేది. కొన్ని పరిశ్రమలు కేంద్రీకృతధోరణిని సూచించేవి. కొన్ని ప్రదేశాలు కొన్ని ప్రత్యేక వస్తువులు ఉత్పత్తికి పేరుపొందినవి. చేతి పరిశ్రమల ఉత్పత్తికి స్థానికమగు గిరాకీఉండేది. పారిశ్రామిక వస్తువులకు గల గిరాకీ తక్కువగా ఉండుటవలన పరిశ్రమల పరిమాణం చిన్న తరహాలోవుంటూ అభివృద్ధి మందకొడిగా ఉండేది.

గ్రామీణ పరిశ్రమల నిర్వహణ పురాతన పద్ధతిలో ఉండేది. నగర పరిశ్రమలు ఉన్నత ప్రమాణంలో నడుపబడేవి. వీటి నిర్వహణలో వర్తకశ్రేణులు(గిల్డ్‌లు) బాగా పని చేసేవి.

పరిశ్రమలోని ఉత్పత్తిదారుయొక్క ఆర్థిక స్తోమత తక్కువ. అందుచే వియోగదార్లు లేక వర్తకులు సమకూర్చే ఉత్పాదకాల్ని ఉపయోగించి వారి సూచనల మేరకు వస్తువుల్ని తయారుచేసేవాడు. ఏది ఏమైనా ప్రాచీన కాలంలో భారతదేశంలోని పరిశ్రమల నిర్వహణ క్రమ పద్ధతిలో ఉండేది. గిరాకీ కొనసాగునంతవరకు పరిశ్రమలు ఉచ్చరతలో ఉండేవి.

సెకండరీ విద్యలో జనాభా సమస్యపై బోధించాలి

నందికొట్కూరు, సెప్టెంబరు 26: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత సోమవారం నాడు కళాశాల విద్యార్థి సాహిత్య సమితి ఆధ్వర్యాన "జనాభా సమస్య" పై ఉపన్యాసాలు ఏర్పాటైనాయి. ఈ సభకు ప్రిన్సిపాల్ శ్రీ డి. ఎస్. పుల్లయ్య శర్మగారు అధ్యక్షత వహించారు.

కర్నూలు జిల్లా కుటుంబ నియంత్రణ ప్రచారాధికారి శ్రీ హనుమంత రావు జనాభా సమస్య పూర్వాపరాలను, దానివల్ల ఎదురవుతున్న ఇతర సమస్యలను గురించి ఉపన్యసించారు. జిల్లా ప్రజా సంబంధాధికారి శ్రీ ఎస్. దొరస్వామిరెడ్డి ప్రసంగిస్తూ జనాభాసమస్యను గురించి పాట్యాంశాలు సెకండరీ స్థాయిలోనే చేర్చాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి చైద్యాధికారి శ్రీ డి. వెంకటసుబ్బారెడ్డి కుటుంబ నియంత్రణ గురించి ప్రసంగించారు.

విద్యార్థి సారస్వత సమితి సహాయ కార్యదర్శి చి. ఎ. రఘుకుమార్ వందన సమర్పణలో కార్యక్రమం ముగిసింది.

సిద్దిపేట హోటళ్లలో పదార్థాల ధరలు తగ్గింపు

సిద్దిపేట, సెప్టెంబరు 25: ఈ పట్టణములో హోటళ్ల వారు ఫలహారములు, భోజనముల ధరలు తగ్గించారు. కొన్ని ఫలహారముల, కాఫీ, టీ అసలే తగ్గించలేదు. కొన్ని ఫలహారముల ధరలు ప్లేటుకు 5 పైసలు, భోజనము ధర 10 పైసలు తగ్గించారు.

మిలిటరీ హోటళ్ళలో పరాటా ప్లేటుకు 10 పైసలు తగ్గించారు. బిర్యాని భోజనము 10 నుండి 25 పైసల వరకు తగ్గించారు. (స్వ.వి.)

చైనా శిక్షణతో తిరిగి రానున్న నాగాల ముట్టడికి ఏర్పాట్లు

షిల్లాంగ్, సెప్టెంబరు 26: చైనాలో గెరిల్లా యుద్ధంలో శిక్షణ పొంది స్వదేశానికి తిరిగి రావలసిన 150—200 మంది పాలుడు నాగ విప్లవకారులను ఎదుర్కొనడానికి గాను నాగాలాండు బర్మా సరిహద్దుల వద్దగల భద్రతా బలాలను అప్రమత్తంగా వుండవలసిందిగా హెచ్చరించడం జరిగింది.

ఆ మేరకు న్యూనాతంగ్‌రుల్ నాయకత్వం వహిస్తున్నదని అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు. నిషేధింపబడిన నాగ జాతీయ మండలికి అలను పూర్వం ప్రధాన కార్యదర్శిగావుండాడు. 9 సంవత్సరాల క్రితం చైనాకు వెళ్ళి తిరిగి వచ్చిన నాగవిద్రోహుల ముటాకు నాయకత్వం వహించినది కూడా ఇతనే.

కీలకమైన ప్రాంతాలలో భద్రతా బలాలు చాకీలను ఏర్పాటు చేశాయి. అహర్నిశలూ గస్తీ ఏర్పాటు చేయబడింది. ఈ ముటాను ఎదుర్కొనడ కష్టం కాదని ఆయన విశ్వాసాన్ని వ్యక్తపరిచారు.

అజ్ఞాత నాగాల సమస్యపై చర్చలు

అజ్ఞాత నాగుల సమస్య పరిష్కారానికి గాను జరుగుతున్న చెప్పిమా శాంతి మంతనాలు సవ్యంగా, సక్రమంగా సాగుతున్నాయని ఈశాన్య రాష్ట్రాల గవర్నర్ శ్రీ ఎల్. పి. సింగ్ చెప్పారు.

ఈ చర్చలద్వారా త్వరలోనే నిర్దిష్టమైన పరిష్కారం కుదరగలదని, నాగాలాండ్‌లో తిరిగి మామూలు పరిస్థితులు ఏర్పడగలవని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

అజ్ఞాతనాగుల నాయకులతోను, నాగాలాండ్ శాంతిమండలి సభ్యులతోను తాము జరిపిన చర్చల గురించి వివరిస్తూ, నాగాలాండ్ భారతదేశంలో అంతర్భాగమేననేట్టి, దీనిని మార్చడం సాధ్యంకాదనేట్టి అవగాహన ప్రాతిపదికనే ఈ చర్చలు జరుగుతున్నాయని ఆయన చెప్పారు. ఎవరికి ఈ సందర్భంగా ఎట్టి భ్రమకు కూడా తావీయలేదని ఆయన చెప్పారు. నాగాలాండ్‌కు ప్రత్యేక ప్రతిపత్తినిచ్చే అవకాశం కూడా లేదని ఆయన స్పష్టంచేశారు. చర్చలు జరుగుతున్నాయి గదా అనిభద్రతావీర్యాట్లను కూడా సడలించేదిలేదని ఆయన చెప్పారు. అజ్ఞాతంగావున్న నాగులంతా వెలుపలికి రావాలని ప్రభుత్వం ఆడుగుతోందని, వారు తిరిగి భారత దేశంలోని ఇతర పౌరులతో కలిసి గౌరవంగా బ్రతకాలని కోరుకుంటోందని, అలా తిరిగివచ్చిన వారికి పునరావాసం కల్పించబడుతుందని ఆయన చెప్పారు.

గవర్నరు పర్యటన

హైదరాబాద్, సెప్టెంబరు 26: ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ ఎన్. సంజీవరెడ్డి అక్టోబరు 2 న హైదరాబాదునుండి విమానంలో బయలుదేరి మద్రాసు వెళ్తారు. అక్టోబరు 4 న ఉదయం రాజధానికి తిరిగి వస్తారు.

చిత్ర విచిత్రం

"జ్యోతి" గా జయసుధ

ప్రజాభిరుచుల కనుగుణంగా చిత్రాలను నిర్మించడంలో పేరుగడించిన కొద్ది సంస్థల్లో అన్నపూర్ణ సినీఎంటర్‌ప్రైజెస్ ఒకటి. ప్రస్తుతం ఆ సంస్థ మరొక వినూత్న చిత్రాన్ని తలపెట్టింది. "లక్ష్మణరేఖ"లో క్రొత్త అంతస్తులచేరిన జవ్వని జయసుధకు ఈ చిత్రంలో కీలకపాత్రనిచ్చారు. నిర్మాత క్రింతికుమార్.

తమ చిత్రానికి "జ్యోతి" అని పేరు పెట్టినట్టు నిర్మాత క్రాంతికుమార్, దర్శకుడు కె. రాఘవేంద్రరావు చెప్పారు. వారు చేపట్టిన కథనుబట్టి టైటిల్ చాలాయాప్ట్‌గా వుందని చెప్పక తప్పదు. ప్రతినిత్యం మన కళ్ళకు కన్పించే, మన మధ్య మసలే వ్యక్తుల స్వరూప స్వభావాలు ఎలావుంటాయో వివరించే కదే పై చిత్రం.

జయసుధ జాతకం మరింత జోరుగా సాగేందుకునేలుగా, చిత్రంలోని అతిముఖ్య పాత్ర ఆవిడకు ఇవ్వడం జరిగింది. "లక్ష్మణరేఖ"లో నవ్విన చేయను పై చిత్రంలోని పాత్ర మరింత భ్రమపడింపచేస్తుంది. సత్యనారాయణ మట్టుకు కథలోని పాత్రలన్నీ పరిభ్రమిస్తాయి. గిరిబాబు, మురళీమోహన్ చిత్రంలోని మరో రెండు ముఖ్యభూమికల్లో కన్పిస్తారు.

క్రాంతికుమార్ కలం నుండి వెలువడ్డ పై కథకు సత్యానంద్ మాటలను, చక్రవర్తి సంగీతాలను, ఏవీఎం చాయను; సమకూరుస్తున్నారు. దర్శకుడు రాఘవేంద్రరావుకు తన సత్తా ఏమిటో నిరూపించుకునేందుకు ఇదొక సదవకాశం. కవితను (లక్ష్మణరేఖ) తందన్నేపాత్ర జ్యోతి.

--శ్రీనివాస్.

ఫోర్డ్‌కు రాష్ట్రపతి సందేశం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26: అమెరికా అధ్యక్షుడు శ్రీ ఫోర్డ్ పై హత్యాప్రయత్నం జరిగినందుకు విచారము, ఆయన మరక్షితంగా బైటపడగలిగినందుకు హర్షాన్ని ప్రకటిస్తూ రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ఆయన కొక సందేశాన్ని పంపించారు.

ఈ సందేశాన్ని ఆయన మొన్న పంపించారు. దానిలో ఆయన శ్రీ ఫోర్డ్‌కు తన శుభాకాంక్షలను కూడా తెలియజేశారు.

రెవిన్యూబోర్డు జాయింట్ సెక్రటరీగా శ్రీ చంద్రయ్య నియామకం

హైదరాబాద్, సెప్టెంబర్ 26: గుంటూరు జిల్లాకలెక్టరుగావున్న శ్రీ కె. చంద్రయ్యను రెవిన్యూ బోర్డు జాయింటు సెక్రటరీగా నియమించారు.

గానుగ చెక్కతో సూనె తీసే కర్మాగారం

అనంతపురం, సెప్టెంబరు 25: శ్రీ దొంగడి రామప్ప అండ్ సన్స్‌వారు గానుగ చెక్కలుండి సూనె తీసే ఫాక్టరీని రు 25 లక్షల పెట్టుబడితో నిర్మించారు.

ఈ ఫాక్టరీలో విద్యుత్ సరఫరాకు సూనె రెంటెండింగ్ ఇంజినీరు శ్రీ బి. ఎస్. మూర్తి ప్రారంభోత్సవం చేశారు.

సభకు శ్రీ కె. ఎస్. జయరాం అధ్యక్షత వహించారు. శ్రీ గొంగడి రుద్రయ్య స్వాగతం చెప్పారు.

ఈ ఫాక్టరీ పెట్టుబడిలో నగం ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ రుణంగా ఇచ్చింది.

గానుగ చెక్క నుండి 6 శాతం, వేప చెక్క నుండి 10శాతం సూనె తీసే ఈ కర్మాగారం వల్ల సుమారు 100 మందికి జీవనోపాధి లభిస్తుందని శ్రీ ఎస్. రామారావు చెప్పారు.

ఫాక్టరీ మేనేజరు శ్రీ నరసింహారావులు వందన సమర్పణ చేశారు.

అధికారభాషా సంఘం పర్యటన కార్యక్రమం

హైదరాబాద్, సెప్టెంబరు 26: అధికారభాషా సంఘం అధ్యక్షుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య సభ్యులు శ్రీమతి టి. ఎస్. అనసూయమ్మ (ఎం. ఎల్. ఎ.), శ్రీయుతులు వి. పి. రాఘవాచారి (ఎం.ఎల్.సి.), ఎస్. శ్రీనివాసులురెడ్డి (ఎం.ఎల్.ఏ.), తులా బండుల నాగేశ్వరరావు ఈ 29 నుంచి అక్టోబరు 1 వరకూ ఈ దిగువ కార్యక్రమం ప్రకారం పర్యటిస్తారు.

29—వికారాబాద్, తాండూరు, కొడంగల్, పరిగి, షాద్‌నగర్, 30—జడ్చర్ల, నవపర్తి, గద్వాల, ఆలంపురం, కర్నూలు. అక్టోబరు 1—నందికొట్కూరు, కర్నూలు. రాత్రి రాజధానికి తిరిగి రాక.

రోజూ ఒకగంట ఎక్కువసేపు పని

కోడంగల్, సెప్టెంబరు 25: ఈ సమితి విద్యా పర్యవేక్షణాధికారి కార్యాలయ ఉద్యోగులందరూ రోజూ పని చేయు సమయమున ఒక గంట పెంచుకుమని తీర్మానించారు. ప్రధాన మంత్రి 20 సూత్రాల పథకమును బలపరచుచు కార్యాలయపువనులను సత్వరీకరణము చేయుటతో సహకరించటానికి నిశ్చయించుకొన్నారు.

మాడూరిసమస్యలు

వల్లపర్ల కొరతలు

(10 రు. బహుమతి పొందినలేఖ)

మాగ్రామం జనాభా 8 వేలు. వ్యాపారానికి కూడలి. కరెంటు, బస్సు సౌకర్యం, గ్రంథాలయం, పశువుల ఆసుపత్రి లేవు. వై. రామదండు, కేరాప్ పీ. పూర్ణచంద్రరావు, వల్లపర్ల పోస్టు - ఆత్మకూరు తాలూకా, ప్ర. జి.

సర్గవరం వంతెన

మాపూరిమధ్య వరతెనొకటి వస్తుందని 20 సంవత్సరాలుగా అనుకుంటున్నారు. అది ఇంకా పూర్తి కాలేదు. తలుచుకుంటేనెలలో అవుతుంది.

కె. శ్యామసుందరరావు, కోడాటి నరసింహారావు కుమారుడు, సర్గవరం పోస్టు, వయా గరిడేపల్లి, హుజూర్‌నగర్ తాలూకా, నల్గొండ జిల్లా.

పెద్దవంగలి సమస్య

కరెంటువేసి ఆరు సంవత్సరాలైందికాని వీధి దీపాలు వేయలేదు.

కామిశెట్టి శ్రీరాములు, పెద్దవంగలి, వయా చాగలమర్రి, కర్నూలు జిల్లా.

పూదూరుకొరత

3000 మంది జనం ఉన్న మా గ్రామంలో నీటి కొరత అధికంగా ఉంది. (గ్రంథాలయం కూడా లేదు.)

జోషి సుధాకరరావు, జె. క్రిష్టారావు కుమారుడు, పూదూరు, గద్వాల తాలూకా, మ. న. జి.

అక్షరాలతో ఆడుకుందాం

56 వ సర్గ

నిగ్రహిష్యామ్యహం బ్రహ్మన్!
విశ్వామిత్రో మహాబలః
ప్రసీద భవతాం శ్రేయః!
లోకాస్సంతు గతవ్యథాః 21

శ్వామిత్రుడు వోడిపోయాడు. ఇక ప్రసన్నుడవై లోకాలకు ఏలాటి చీకాకూ కలుగకుండా కాపాడుడు, అని స్తుతించాడు.

ఏవముక్తో మహాతేజా
శృణుం చక్రే మహాబలః
విశ్వామిత్రో నిరుత్సాహః
వివిధ్యస్యేదమబ్రవీత్ 22

ముసుం ప్రార్థన నాలించి వసిష్ఠుడు శాంతించాడు. అంత బలశాలి విశ్వామిత్రుడు పరాజితుడయి నిట్టూర్పు విడిచి యిలా అనుకున్నాడు.

ధిగ్బలం క్షత్రియబలం
బ్రహ్మతేజో బలం బలం
ఏకేన బ్రహ్మదండేన
సర్వాస్త్రాణి హతానిమే 23

సిగ్గు సిగ్గు. క్షత్రియ బలం ఒక బలమా! బ్రాహ్మణ తేజో బలమే బలం. ఒక్క బ్రహ్మదండం ముందు నా అస్త్రాలన్నీ నామరూపాలు లేకు

కేంద్ర విద్య, సాంఘిక సంక్షేమ ఉపమంత్రి శ్రీ డి. పి. యాదవ్ 21వ హైదరాబాదులోని అష్టాధ్యాయి సరళతమ సంస్కృత ప్రచార సమితి స్వర్ణోత్సవంలో యోగ్యతా పత్రాలు ప్రదానం చేసిన దృశ్యం

అమెరికా స్థావరం నుండి బయలుదేరిన 4 ఇటలీ యుద్ధ విమానాల పతనం

బాన్, సెప్టెంబర్ 26: నాలుగు ఇటాలియన్ 'ఎఫ్—104' యుద్ధ విమానాలు నిన్న పశ్చిమ జర్మనీ—బెల్జియం సరిహద్దున కూలిపోయాయి. ఆ విమానాలలోని నలుగురు పైలట్లు చనిపోయారని పశ్చిమజర్మనీ రక్షణ శాఖ ప్రకటించింది.

ఈ నాలుగు విమానాలు ఉత్తర ఇటలీలోని మెడిస్థావరంనుండి బయలుదేరి, బిట్‌బర్గ్‌లోని అమెరికా విమాన స్థావరంలో దిగి, తిరిగి అక్కడినుండి బయలుదేరి మెడి స్థావరానికి తిరిగిపోతూ కూలిపోయాయి.

విధ్వంసక చర్యల ఫలితంగా ఏవైనా ఈ విమానాలు కూలిపోయాయా అనే విషయమై దర్యాప్తు జరుగుతున్నదని ఇటలీ రక్షణశాఖ ప్రతినిధి అన్నారు.

విధ్వంసక చర్యవలన ఈ విమానాలు కూలిపోయాయనే అనుమానం కలుగడం లేదని పశ్చిమ జర్మనీ రక్షణశాఖ ప్రతినిధి అన్నారు.

బిట్‌బర్గ్ విమానాశ్రయంనుండి ఈ విమానాలు బయలుదేరిన వెంటనే వాటితో రేడియో సంబంధాలు తెగిపోయాయని అమెరికా విమానస్థావర ప్రతినిధి చెప్పారు.

రేడియో సంబంధాలు పోయిన వెంటనే అమెరికనులు, ఆ విమానాల విషయమై పశ్చిమ జర్మనీవారికి హెచ్చరిక చేశారు. అన్నే సకులను, రక్షక బృందాలను సంసిద్ధంగా కోరారు.

బిట్‌బర్గ్‌కు దక్షిణంగా 20 కిలోమీటర్ల దూరంలో ఒక విమానం శిథిలాలు కనిపించాయి. దానికి కొంత దూరంలో కూలిపోయిన తక్కిన మూడు విమానాలు కనిపించాయి.

ఈ విమానాలు కూలిపోయిన చోటుకు పశ్చిమ జర్మనీ విమాన దళాధిపతి లెఫ్టినెంట్ జనరల్ కెర్‌హార్డ్ లింబర్గ్, ఇటలీ విమాన దళానికి చెందిన దర్యాప్తు బృందాలు వెళ్లాయి.

ఒకే రకం పనిచేసే స్త్రీ, పురుషులకు సమాన వేతనాలు: ఆర్డినెన్సు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26: ఒకేపని లేదా ఒకే విధమైన పనిచేసే పురుష కార్మికులకు, స్త్రీకార్మికులకు సమాన వేతనాలివ్వడాన్ని కుదేలింపబడిన ఆర్డినెన్సును రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ జారీ చేశారు.

ఈ ఆర్డినెన్సు ప్రకారం ఏ యజమానికైనా పని చేయడానికి స్త్రీలకు తక్కువ వేతనాలు ఇవ్వడాని వీల్లేదు. ఇంతవరకు పురుషులకు, స్త్రీలకు వేర్వేరు వేతనాలు ఇవ్వబడుతున్న పరిశ్రమలలో ఇంకఱా రెండు రకాల వేతనాలో ఏది ఎక్కువగావుంటే ఆవేతనమే అందరికీ వారు నియమింపబడిన తేదీ నుండి ఇవ్వబడుతుంది.

ఆడవారి, మగవారి సమాన వేతనాలను అమలు జరుపడం వలన, ఉద్యోగానికి తీసుకోవడంలో ఆడవారికి అన్యాయం జరుగకుండేందుకును, కుండా చూచేందుకు, అనగా వారిపట్ల నిష్పక్షపాతం చూపబడకుండా చూచేందుకు ఆర్డినెన్సులో నిబంధన కల్పించబడింది.

ఒకవనికి ఆడవారిని - తీసుకోవడాన్ని ఏదేని సంస్థ గాని నిషేధించబడితేనను, ఒకేపని కాని పనికి ఉద్యోగులను తీసుకునే విషయం ఏ యజమానికూడా స్త్రీ అభ్యర్థులపట్ల వివక్షత చూపరాని ఈ ఆర్డినెన్సు ఆదేశిస్తున్నది. ఉద్యోగం విషయంలో కొన్ని ప్రాధాన్యతలు, కేటాయింపులు వుండేట్లు చూచేందుకు ఒక క్లాజువుంది. షెడ్యూలులు, జాతుల అభ్యర్థులు విషయంలోను, మాజీ సైనికుల విషయంలోను, రిజర్వేషన్ చేయబడిన ఉద్యోగులు మొదలైన వారి విషయంలో ఉద్యోగాల కేటాయింపు, ప్రాధాన్యతలకు ఈ ఆర్డినెన్సు వలన భంగం కలుగదు.

ఆడవారి ఉద్యోగకాలాలను పెంపొందించేందుకుగాను పలువో సంఘాలను ఆయా ప్రభుత్వాలు ఏర్పాటు చేసేందుకు ఆర్డినెన్సులో నిబంధన కల్పించబడింది. పలువో సంఘంలో 10 మంది వుండాలని, వీరిలో సగంమంది స్త్రీలు వుండాలని ఆర్డినెన్సులో నిర్దేశం చేయబడింది

ఆర్డినెన్సు నిబంధనలను పాటించడం లేదనే ఫిర్యాదులను పరిశీలించేందుకు ఉద్యోగుల సాన్నిహిత్యతలు తదితర విషయాలకుసంబంధించిన తగాదాలను పరిష్కరించేందుకుగాను అధికారుల నియామకానికి కూడా యీ ఆర్డినెన్సులో నిబంధన కల్పించబడింది. ఒక కంపెనీవారు చేస్తే, ఆకంపెనీ వ్యాపార నిర్వహణకుబాధ్యులైన వారు, ఆకంపెనీకి బదిలీగా వుండే వారు, కంపెనీకూడ ఆ నేరానికి బాధ్యులైనట్లు భావించడం జరుగుతుందని ఆర్డినెన్సులో వివరం నియబడింది.

మేకను మింగిన కొండచిలువ

గ్వాలియర్, సెప్టెంబర్ 26:40 అడుగుల బరువుగల కొండచిలువ 15 కిలోల మేకను మొత్తం ఇక్కడ అమాంతం తన పొట్టన పెట్టుకున్నది. ఇక్కడి గుజ్రీమహల్ పురాతన ప్రదర్శనశాల దగ్గర ఈ మేక మేతకుపోగా దానిని ఇది మింగింది.

పెద్ద గుంపొకటి ఆ మేకను మింగడం చూచింది. ఆ గుంపు చూచినపుడు మేక వెనుకకాళ్లు ఇంకా బయటికి కనిపిస్తూనే ఉన్నాయి. ఒక పాములవాడు ఇది చూచి, తన తోటివానిసాయంతో వెళ్లి కొండచిలువను బయటికి లాగాడు. మేకను వెనుకకాళ్లు పట్టుకుని బయటికి లాగాడు. ఆ తరవాత అది కొద్ది గంటలమాత్రమే బ్రతికింది.

ఆ కొండ చిలువను మర్నాడు నగరపాలక సంఘంవారి జంతు ప్రదర్శనశాలకు అప్పగించారు. ఈ కొండచిలువ వయసు పదేళ్లుండవచ్చని ఆ పాములవాడ అన్నాడు.

నిజామాబాదులో గణేశ్ విసర్జన మహోత్సవం

నిజామాబాదు, సెప్టెంబరు 25: స్థానిక పార్వజనిక్ గణేశ్ మండలి ఆధ్వర్యంలో గణేశ్ ఉత్సవాలు వైభవంగా జరిగాయి.

సుమారు 15 వేలమంది ఈ ఉత్సవాలకి పాల్గొన్నారు. స్త్రీలు ఎక్కువగా పాల్గొనగా పూరేగింపు పురవీధులలో పెద్ద దూరంవరకు సాగింది. ఈ పూరేగింపు చూడటానికి చుట్టుప్రక్కల వూళ్లలో ప్రజలు కూడా వచ్చారు.

సింగరేణి కాలరీల తాత్కాలిక జనరల్ మేనేజరు శ్రీ ఎం. వాసుదేవన్ బీహారు వరద బాధితులకుగాను లక్షరూపాయలు ఇవ్వదలచేసి వస్త్రాల బంగీజలో ఒకేదానిని పరిశ్రమల మంత్రి శ్రీ పి. జనార్దన్ రెడ్డికి అందచేసిన దృశ్యం.

విద్యాసంస్థల సిబ్బంది

నిర్బంధ పదవీ విరమణకు జిల్లా స్థాయి సంఘాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 26: రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో పనిచేసే గజిటెడ్‌కాని ఉద్యోగులలో (ఉపాధ్యాయులలో సహా) 25 సంవత్సరాల సర్వీసు లేక 50 సంవత్సరాలవయస్సు పూర్తి చేసిన వారిలో అవినీతిపరులు, అసమర్థులు అయిన వారిని నిర్బంధంగా పదవీ విరమణ చేయించేందుకు జిల్లా స్థాయిసంఘాలను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది.

ఈ సంఘాల్లో ఆయా జిల్లాల్లోని ఒక డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, జిల్లా విద్యాశాఖాధికారి, వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టరు పుంటారు.

ఈ విషయాన్ని నేడు విద్యాశాఖామంత్రి శ్రీ నుండలి వెంకట కృష్ణారావు నేడుపత్రికా ప్రతినిధులకు తెలిపారు.

ఒకనెల రోజుల్లో ఈ ఏరివేత కార్యక్రమం రాష్ట్రమంతటా పూర్తి కాగలదని విద్యామంత్రి ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. పంచాయతీ రాజ్యసంస్థలు, పురపాలక సంఘాలు నిర్వహించే పాఠశాలలు, ప్రభుత్వ సహాయంతో నడిచే పాఠశాలలు, కళాశాలలకు కూడా ఈ ఏరివేత కార్యక్రమం వర్తింపచేయగలమనీ, అయితే అదెలా జరగాలో ఆయా యాజమాన్య వర్గాల ప్రతినిధులతో చర్చిస్తున్నామనీ విద్యామంత్రి అన్నారు. ప్రయివేటు విద్యా సంస్థలచేత కూడా ఈ పని చేయించాలని ప్రభుత్వం అభిలషిస్తున్నది.

జంటనగరాలలో సినిమాలు

తెలుగు:

వైకుంఠపాళి	వెంకటేశ అజంతా
దేవుడే దిగివస్తే	బసంత్, షాన్, చిత్రాణి
బలరాం శ్రీకృష్ణకథ	బాలాజి, అప్సర, దీగల్, మనోహర్, స్వాతి
లక్ష్మణరేఖ	ప్రభాత్, రాజేశ్వర్
మావూరి గంగ	దీపక్
పూజ	శాంతి, ప్రశాంత్
జేబుదొంగ	సంగం, పారడైజ్
బాగ్దాద్‌దీరుడు	సుదర్శన్ 35 ఎం.ఎం. అంజలి
అన్నదమ్ముల కథ	శోభన
రక్తసంబంధాలు	విజయలక్ష్మి
ముత్యాలముగ్గు	సుదర్శన్ 70 ఎం.ఎం. అలంకార్
అన్నదమ్ముల అనుబంధం	సాగర్
జీవనజ్యోతి	సోబుల్
చీకటివెలుగులు	జగత్
యశోదాకృష్ణ	శారద, సుధా
దేవుడు చేసిన మనుషులు	కమల్

హిందీ:

ప్యార్‌దివానా	స్కైలైన్, ఆశా, కల్పనా
అక్రమణ్	దిల్‌షాద్
జస్ దేస్ మే గంగా బహతీహై	పారస్
మేరా నామ్ జోకర్	సంగీత్
మేరా దేశ్ మేరాధర్మ్	అశోక్
రాణి లవర్ లాల్‌పరి	రాయల్
జిక్కీ	రామకృష్ణ 35 ఎం.ఎం
గుప్తశాస్త్ర	రామకృష్ణ 70 ఎం.ఎం.
అందాజ్	అలంకార్
ఆదీమ్ అవుర్ ఇవ్‌సాన్	లత
ఖయిద్	జస్టిస్
సన్ హేరా సంసార్	సన్‌రంగ్
బాబీ	కృష్ణ
అపరాధి	భీష్మహాల్
అమానుష్	విక్రాంతి
మేరా గామ్ మేరాదేష్	రూప్‌మహల్
కీమత్	మినర్వా

ఇంగ్లీషు

పీటర్ డే వైట్ అవుట్	ప్లాజా
ది క్రేజీ బాయిస్ ఆఫ్ దిగేమ్స్	శ్రీనివాస
లారెన్స్ ఆఫ్ అరేబియా	నటరాజ
పానిక్ ఇన్ బాంకాక్	లైట్‌హౌస్
ది ఒమేగామాన్	టివోలి
సబటా	లిబర్టీ
ది ప్రొఫెషనల్స్	మీరా

ఉదయంసినిమాలు

తెలుగు	
విరోధ దేవదాసు	శోభన
జీవితచక్రం	ప్రభాత్
వింతదంపతులు	శ్రీనివాస
చెర్లెలికాపురం	దీపక్
టక్కరిదొంగ చక్కనిచుక్క	బాలాజి
శ్రీకృష్ణావతారం	శాంతి
బతుకుతెరువు	సంగం
అగ్నిపరీక్ష	రహత్
అందరికీ మొనగాడు	కమల్
దేశమంటే మనుషులోయ్	దీగల్
వింత సంసారం	అంజలి
కోడలుపిల్ల	సాగర్
జయసింహ	పారడైజ్
ఆత్మీయులు	సుదర్శన్ 70 ఎం.ఎం.
వెలుగునీడలు	సుదర్శన్ 35 ఎం.ఎం.
మిస్సమ్మ	మీరా
హిందీ:	
జైసంతోషిమా	ప్రశాంత్, దిల్‌షాద్
ఇంతిహాన్	అశోక్
యాద్‌గార్	నీలమ్
ఓకాన్‌టీ	నవరంగ్
ఇంగ్లీషు:	
టోబ్రక్	విక్రాంతి
డెత్ తుజ	బసంత్
ది కౌ బాయిస్	సంగీత్
తమిళం:	
పణం పత్తు సెయ్యం	నటరాజ (10.30)
	వెంకటేశ (11.30)
మయంగుగిరాల్ బరు మాధు	అజంతా
తల్లానా మోహానాబాలే	ప్రశాంత్ (9.30)

ప్రభుత్వ ఆస్పత్రులలో సాయంత్రం కూడా పేషంట్ వార్డులు

హైదరాబాదు, సెప్టెంబరు 26: రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రులలో రోగుల రద్దీ ఎక్కువయిపోతున్నందువలన సాయంత్రం పూట కూడా అవుట్ పేషెంట్ వార్డులను తెరవాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది.

అక్టోబరు 1వ తేదీ నుంచి రాజధానిలో, జిల్లా కేంద్ర పట్టణాలు, తాలూకా కేంద్ర పట్టణాల్లోనూ వున్న ఆసుపత్రుల్లోను, ఇతర ఆసుపత్రుల్లోనూ ఉదయం 8 నుంచి 12 గం. ల వరకు, సాయంత్రం 4 గం.ల నుంచి 6 గం. ల వరకు అవుట్ పేషెంట్ వార్డులు తెరిచివుంచడం జరుగుతుందని వైద్యశాఖామంత్రి కార్యాలయం విడుదల చేసిన ఒక ప్రకటన తెలుపుతున్నది.

ఆర్. యం. ఒ. సస్పెన్షన్

రాజధానిలోవున్న పిచ్చాసుపత్రి ఆర్. యం. ఒ. ను, స్థిపర్చారు ప్రభుత్వం సస్పెన్షన్‌లో పెట్టింది. వైద్య శాఖ నిఘా విభాగం అధికార్లు అకస్మాత్తుగా జరిపిన దాడుల్లో ఆసుపత్రి స్టోరులో ఆహార వస్తువులు లెక్కలు సరిగా వుండవలసిన వాటికంటే తక్కువగా వున్నట్లు వెల్లడయినందువలన వారి రిరువురినీ సస్పెండ్‌చేశారని ఈ ప్రకటన వివరించింది.

గమనిక

కర్నూల్ సిల్వర్ జూబిలీ కళాశాలవిషయమై గురించి 23వ తేదీ 'ఆంధ్రపత్రిక'లో పడిన వార్తలో పరీక్షకు వెళ్లిన 116 మంది విద్యార్థులలో 87 గురు ప్రథమశ్రేణిలోనూ మిగతావారు తృతీయ శ్రేణిలోనూ ఉత్తీర్ణులైనట్లు ప్రచురితమైంది. 27 మంది ద్వితీయ శ్రేణిలోనూ, మిగిలినఇద్దరు మాత్రమే తృతీయ శ్రేణిలోనూ ఉత్తీర్ణులైనట్లు పాఠకులు గమనించ వలెను. —సం.

నగర వార్తలు

హుస్మత్ పేట యువజన కాంగ్రెస్ కమిటి

నూతనముగా ఏర్పాటు చేయ బడిన హుస్మత్ పేట యువజన కాంగ్రెస్ కమిటీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి 20 సూత్రముల పథకాన్ని ఏక గీవంగా బలపరుస్తూ తీర్మానించింది. కార్యవర్గ సభ్యులుగా యీ క్రిందివారు ఎన్నికైనారు:

అధ్యక్షులు తోట పాండురంగం, ఉపాధ్యక్షులు హెచ్ రామయ్య, కార్యదర్శి ఆర్. ఆర్. స్వామి, ఉప కార్యదర్శి డి. స్వామి, కోశాధికారి శ్రీ జి. బలరామయ్య, సభ్యులు శ్రీయుతులు వి. రాములు, యం. తారాచంద్, షై. సుభాన్, పి, భద్రయ్య పి. బాల మల్లేశ, బి. సైదయ్య, జి. పి రేశం, టి. ఆంతోని, ఖాన్ సాహెబ్, సలహా సంఘ సభ్యులు ఎం. అంతేశ్, ఎం. నర్సింహయ్య, సాహెబ్. నర్సింహయ్య, శ్యామ్‌చంద్రచౌదరి, యం. శ్రీనివాసు.

ఫిల్ము విభాగం ప్రధానాధికారి

నగరంలో భారత ప్రభుత్వ ఫిల్ము విభాగం బ్రాంచి మేనేజరుగా ఇటీవల శ్రీ ఎస్. బాల సుబ్రమణ్యం పదవీ స్వీకారం చేశారు. ఇంతకు ముందు వరకు ఈ పదవిలో శ్రీ ఆర్. పి. శర్మ పనిచేశారు

జనరంజని ప్రత్యేక కార్యక్రమం

ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం తాలూకు వాణిజ్య విభాగం నుంచి ఈ నెల 27వ తేదీ రాత్రి 8 గంటలా 15 నిమిషములకు ప్రత్యేక జనరంజని కార్యక్రమం ప్రసారం అవుతుంది. సుప్రసిద్ధ సినీ నేపథ్య గాయకులు శ్రీ ఎస్. పి. బాల సుబ్రహ్మణ్యం సమర్పించే ఈ జనరంజని కార్యక్రమం ఆకాశవాణి విజయవాడ కేంద్రం తాలూకు వివిధ భారతి వాణిజ్య విభాగం నుంచి కూడా వినవచ్చును.

అభినందన సభ

శ్రీ కొత్తూరు భరతవీర్ స్కాలర్‌షిప్ మీద పై చదువులు చదవడానికి అమెరికా, జపాన్ వెళ్తున్న సందర్భంగా స్థానిక వాసవీ సేవా కేంద్రంలో అభినందన సభ జరిగింది.

శ్రీ భరతవీర్ స్థానిక పటేల్ కుటుంబుడు శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త కుమారుడు. వ్యవసాయ శాస్త్రంలో ఎం. బి. ఏ. (మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్) చదవడానికి విదేశాలకు వెళ్తున్నారు.

సభకు శ్రీ కె. బాలస్వామిగుప్త అధ్యక్షత వహించారు. శ్రీ కె. సి. గుప్త స్వాగతం చెప్పారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కేంద్ర మంత్రి శ్రీ జి. వెంకటస్వామి భరత్‌వీర్‌కు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. స్థానిక వ్యాపారస్థులు, పురప్రముఖులు అనేకమంది భరత్‌వీర్‌ను పూలదండలతో సత్కరించి అభినందనల తెలియచేశారు.

కావలెను

10th పాసయిన, తప్పిన విద్యార్థులనుండి మంచి ఉద్యోగావకాశములున్న రేడియో ట్రాన్సిస్టర్ వింగ్ కోర్సుకు దరఖాస్తులు కోరబడుచున్నవి ప్రాస్పెక్టస్‌కు రు. 1 M. O. చేయుము. ప్రిన్సిపాల్ ఎస్. మస్తాన్‌రావు, ఎల్.ఆర్.ఇ. కాలేజి (Govt. Licenced) అరండల్‌పేట 1 వ లైను (డోంకరోడ్డు) గుంటూరు—2

కావలెను

కొత్తపటులు కావలెను

మేము నిర్మిస్తున్న తెలుగు చిత్రములో నటించుటకు ఉత్సాహవంతులైన 20—26 సంవత్సరముల మధ్య వయస్సు గల యువకులు కావలెను. పై అర్హతలు గలిగి మా చిత్రములో నటించగలవారు తమ పోటోలను 35పై. స్టాంపుంతో వెంటనే ఈక్రింది అడ్రసుకు పంపవలెను. వ్యయంగా ఏ విధమైన సంప్రదింపులు జరుపుటకు వీలుకాదు.

Sree Pictures, Durga Agraharam, Vijayawada—2.

Shilpi 2 CC 1/75 A1 Tel



మిరప పంటను క్రిమికీటకాదుల నుండి రక్షించండి...

మిరప పైరులను నాశనం చేసే దాసరిపురుగులు, వర్రలక తెగులు, పేను, వడ్డుదోమ మొదలగు కీటకాదులను అరికట్టుటకు, కామదేను అత్యంత ప్రభావశాలి యైన కీటనాశకములు, రోగ నాశకులను వాడి పైరులను సంరక్షించండి-మరియు అధిక దిగుబడి పొందండి.

మా ప్రభావశాలి యైన కీటనాశకములు:
- కమెడ్రిన్ ■ ఎండోకాప్ ■ డైమెథాన్
- నెబిఠిన్ ■ కామెథియాన్ ■ బెన్‌హెక్సాల్
- కాపోక్సిల్ మరియు సల్ఫోన్.

తయారుచేయు వారు:
కామధేను పెస్టిసైడ్స్,
కృషిభవన్, 1379, భవానీ పేట్, పూనా.2

Expressol KP/75/1

డిస్ట్రిబ్యూటర్లు: మహాలక్ష్మి ఎంటర్ ప్రైజెస్,
26-1-90, ఓల్డ్‌క్లబ్ రోడ్, గుంటూరు (ఎ.పి) ఫోన్: 22039

'సుచిత్ర 46% మైదాతో* చేసిన వస్తువును కొనవచ్చు—



నేను నా కుటుంబం కోసం వివాయే కొంటాను.

వివాలో
పాలు ఎక్కువ, మాల్ట్ ఎక్కువ
ఎటువంటి విధమైన గోధుమ పిండిగాని, మైదాగాని లేవు.'



హెచ్చు పాల మూలంగా, హెచ్చు మాంసకృత్తులు సంప్రాప్తమౌతాయనీ, కండరాలను దృఢపరచడానికి ఈ మాంసకృత్తులు ముఖ్యమనీ సుచిత్రకు తెలియక పోవచ్చు. ఏ ఇతర మాల్టెడ్ పాల ఆహార పానీయం కన్న వివాలో హెచ్చు మాంసకృత్తులు లభిస్తాయి. గోధుమ పిండినిగాని, మైదానుగాని జీర్ణం చేసుకొనడం కష్టం కనుక, వివాలో గోధుమ పిండిగాని, మైదాగాని ఏమాత్రం లేవు. గోధుమ పిండి, మైదాలలో మూడో భాగం ఏమాత్రం కరగని పీచు ఉంటుంది. దీనిలో పౌష్టికతత్వం ఏమాత్రం లేదు

వివాను కేవలం పాలు, బార్లీ మాల్ట్, గోధుమ మాల్ట్‌లతో చేసారు. వివాలోని అదనపు మాల్టోస్, సులభంగా జీర్ణం కావడమే కాకుండా, హెచ్చు శక్తినీ, పుష్టినీ సమకూరుస్తుంది. ఈ గుణాలన్నిటి మూలంగా, వివా పుష్టిని ఇవ్వగలదని మీ డాక్టరు ధృవపరచగలడు.

వివా

మీ డబ్బుకు అత్యధిక విలువను చేకూర్చుతుంది.

* ఇటువంటి ఉత్పత్తిలో ప్రధాన పదార్థాలు సుమారు 46% మైదా, 27% మాల్ట్, 25% పాలు, ఇదే పరుసక్రమంలో ఉంటాయి.

జగర్‌జీత్ ఇండస్ట్రీస్ లిమిటెడ్



కర్నూలు జిల్లాలో 2 లక్షల ఎకరాలదాకా మిగులు భూమి

కర్నూలు, సెప్టెంబరు 25. కర్నూలు జిల్లాలో భూసంస్కరణల చట్టాన్ని అమలు సరిచేస్తున్నపుడు లక్షా ఎనభై ఆరువేల ఎకరాల భూమి మిగులు తేలుతుందని అంచనా వేయబడింది. నిన్న ఇక్కడ జరిగిన అంశాల ఆర్థిక కార్యక్రమం అమలుపై సమీక్షా సంఘం సమావేశమైనప్పుడు ఈ అంచనా వేయబడింది. జిల్లా కలెక్టరు శ్రీ కోసరాంలాల్ అధ్యక్షత వహించారు.

జిల్లాలో మొత్తం 32,207 దిక్కు రేషన్లు దాఖలు చేయబడగా వాటిలో 6250 దిక్కు రేషన్లను సరిగ్గా వున్నాయో లేవో పరిశీలించడం పూర్తి అయింది.

సమావేశం జిల్లాలో సేద్యపు నీటివనరులను పెంపొందించడానికి ఒక బృహత్పథకాన్ని సూచించింది. క్రింది పేదాలలో మారిదిగానే ఒకే పంట పండించబడే మాగాణిలో ఎరి పంటను పండించ నివ్వాలని సమావేశం సూచించింది.

జిల్లాలో సహకార సంఘాల కివ్వబడినరు. 158 లక్షల వ్యవసాయ ఋణాలలో 83 శాతం ఋణాలను సన్నకారు రైతులకిచ్చారు.

కర్నూలు పట్టణంలో ఎనిమిది డిపోలు నడిచేస్తున్న కర్నూలు హనుమాన్ సహకార సంస్థను సూపర్ బజారుగా మార్చడానికి, జిల్లాలో ఏడు సూపర్ బజార్లను ప్రారంభించడానికి నిర్ణయింపబడింది.

చిట్వాల బియ్యం మిల్లులో విద్యుత్ చౌర్యం

26 వేలు జరిమానా

హైదరాబాదు, సెప్టెంబరు 26: నల్గొండజిల్లా చిట్వాలలో శ్రీ ఐ. సరస్వతి బియ్యం మిల్లులో మీటర్‌కు దొంగిలించి ఉపయోగించిన విద్యుత్‌ను అక్రమంగా వాడటాన్ని హైదరాబాదు 2వ యూనిట్ విద్యుత్ నిఘా విభాగం ఇంజనీర్లు కనిపెట్టి పట్టుకున్నారు. నిబంధనల ప్రకారం రు. 25894—70 జరిమానా విధించి, కనెక్షనును తొలగించారు.

పొద్దుటూరు ఆస్పత్రి అభివృద్ధికి ఉపసంఘం

పొద్దుటూరు, సెప్టెంబరు 25: స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి అభివృద్ధికై 'యూనిసెఫ్' సరఫరా చేసిన లక్షరూపాయల విలువ చేసే సామగ్రి వృథాగా పడివుందని, వెంటనే ఒక భవనం నిర్మించి ఈ సామగ్రిలో ఆస్పత్రిని అభివృద్ధి చెయ్యాలని వైద్య అధికారి డా. సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి రెవిన్యూ అధికారి శ్రీ ఎన్. కృష్ణారావు అధ్యక్షత వహించారు.

భవన నిర్మాణానికి నిధులు పోగు చెయ్యాలని సమావేశంలో తీర్మానించారు. నిధిని సేకరించడానికి ప్రయత్నాలు కె. ఎస్. సుబ్బారావు, ఆర్. సీతారామయ్య, ఆర్. చంద్రబాబులరెడ్డి, రామస్వామి, రామమోహనరావు టి. ఎస్. నారాయణరావు, జాటూరు వేమయ్య చెట్టి, పి. వెంకటేశం మొదలైన వారితో ఒక ఉపసంఘాన్ని నియమించారు.

అధ్యాపకులకు సమ్మానం

కర్నూలు, సెప్టెంబరు 25: స్థానిక ఎస్. టి. బి. సి. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ జీవరత్నం జాన్, రిటైరై తెలుగు ప్రొఫెసర్ శ్రీ ఎం. డి. వెంకటసుబ్బయ్య, ఉపాధ్యాయుడు శ్రీ ఎ. శ్రీరాములు గతరాత్రి లయన్స్ క్లబ్బుచే సమ్మానించబడ్డారు. సభకు క్లబ్బు అధ్యక్షుడు శ్రీ శివశంకరకబ్రా అధ్యక్షత వహించారు. కలెక్టరు శ్రీ కోసరాంలాల్ అధ్యాపకులకు శాలువలు అందజేశారు.

అందోలుతాలూకాలో ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు

జోగిపేట, సెప్టెంబరు 25: అందోలు తాలూకా ఆర్యవైశ్య సంఘ కార్యకర్తలు ఆల్లాదుర్గం ముస్త్లాపురం పెద్దాపురం గ్రామములో పర్యటించి శ్రీ మనిసానివల్లి నర్సింహారావు అధ్యక్షతన 1975—76 సం.పు ఎన్నికలు జరిపించారు.

ఆల్లాదుర్గం: అధ్యక్షులు శ్రీ న్యాలకంటి సెంద్రయ్య, ఉపాధ్యక్షులు శ్రీ రాం భన్వయ్య, కార్యదర్శి శ్రీ సూదం బాలకిష్టయ్య, స.కార్యదర్శి శ్రీ రాంగారి శ్రీనివాస, కోశాధికారి శ్రీ మునిగ్యాల వెంటయ్య.

ముస్త్లాపురం: అధ్యక్షులు శ్రీ కన్నయ్యగారి ప్రభులు, ఉపాధ్యక్షులు శ్రీ చికిలం గోవిందు, కార్యదర్శి కన్నయ్య గారి వెంకటనర్సింలు, సం.కార్యదర్శి శ్రీ కటుకం రాంలు, కోశాధికారి శ్రీ చకిలం రాములు.

పెద్దాపురం: అధ్యక్షులు శ్రీ మ్మయ్య గారి రామలింగం, ఉపాధ్యక్షులు శ్రీ బచ్చు పాండురంగం, కార్యదర్శి శ్రీ చొక్కారావు వెంకటేశం, స.కార్యదర్శి బుస్సాసంగయ్య కోశాధికారి శ్రీ గంగావిటల్.

శ్రీ జూకంటి వీరేశలింగం శ్రీ రంగా లింగయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఢిల్లీలో మంత్రి శ్రీ మునుస్వామి చర్చలు

హైదరాబాదు, సెప్టెంబరు 26: వత్స్య శాఖమంత్రి శ్రీ దామోదరం మునుస్వామి ఢిల్లీలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకుని రాష్ట్రంలో 20 సూత్రాల ఆర్థిక వ్రణాళిక అమలు గురించి ముచ్చటించారు.

ఫిషింగ్‌హార్బొరేషన్ మెట్రికో టూల్స్‌లో చేసుకున్న ఒప్పందంపై కేంద్ర మంత్రి శ్రీ షిండేతో చర్చించారు.

రవాణా సదుపాయ సరఫరా విషయంలో కేంద్ర మంత్రి శ్రీ టి. ఎన్. త్రివేదీతో చర్చించి రాష్ట్రానికి కేంద్రం సహాయం గురించి విజ్ఞప్తి చేశారు.

కేంద్ర మంత్రులు శ్రీ జగజీవన్‌రాం, శ్రీ కె. సి. పంత్, శ్రీ బ్రహ్మానంద రెడ్డి, శ్రీ అజీజ్ ఇమామ్, అఖిల భారత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ పి. ఎ. సరసింహారావు మొదలైన వారితోకూడా ఢిల్లీలో చర్చలు సాగించి శ్రీ జగ్ జీవన్‌రాంతో పాటు విమానంలో హైదరాబాదుకు నిన్న తిరిగి వచ్చారు.

శ్రీ మునుస్వామి 28 సాయంత్రానికి కర్నూలు వెళ్తారు. 29 బెంగళ్లు. డైవం దిన్నె గ్రామాలలో పర్యటిస్తారు. 30 ఉదయం రాజధానికి తిరిగి వస్తారు.

ఉస్మానియా అనుబంధ పరీక్షల దరఖాస్తులకు గడువు పొడిగింపు

హైదరాబాదు, సెప్టెంబరు 26: ఉస్మానియా విశ్వవిద్యాలయందారు అక్టోబరు, నవంబరులలో జరుపనున్న వివిధ అనుబంధ పరీక్షలకు రేటు ఫీ రు. 5లో సహా ఆయా కళాశాలలలో దరఖాస్తులు దాఖలు చేయని అభ్యర్థులు ఈ రు. 5తో పాటు లేట్ ఫీ రు. 20లు 'సి' చలాన్ ద్వారా చెల్లించి దరఖాస్తులు 30వ తేదీ లోగా తమ తమ కళాశాలల కార్యాలయాలలో అందజేయ లని పరీక్షల కంట్రోలరు తెలియజేస్తున్నారు. తిరిగి గడువు పొడిగించడం జరగదని అభ్యర్థులు గుర్తించాలి.

ఎక్స్‌టర్నల్ అభ్యర్థులకు ఈ పొడిగింపు వర్తించదు. అది నేటితో తీరిపోయింది.

టికెట్లులేని ప్రయాణికుల ద్వారా రు.6లక్షలు వసూలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26 సెప్టెంబర్ 14తో అంతమైన వారంలో రైల్వేశాఖ 47350 మంది టికెట్లులేని ప్రయాణికులను పట్టుకొని, వారినుంచి రు. 6.36 లక్షలు వసూలు చేసింది.





కూర్చుగేదావరి - శ్రీ విజయలక్ష్మి పిక్చర్స్ - కాకినాడ, నెల్లూరుజిల్లాకు హక్కుదారులు - రవి ఫిలింస్, నెల్లూరు. శ్రీ ఏలిందు ద్వారా రాయలసీమ - నవభారత్ ఫిలింస్ - గుంటూరు